అత్యాధునిక లగేజీ స్కానర్‌కు ఇండియన్‌బ్యాంకు భారీ విరాళం

తిరుమల,డిసెంబర్ 19ప్రభాతవార్తప్రతినిధి: లగేజీలను మరింత నిశితంగా తనిఖీచేసేందుకు అవసరమైన అత్యాధునిక లగేజీ స్కానర్‌కోసం ఇండియన్ బ్యాంకు ఫీల్డ్ జనరల్ మేనేజర్ భారీ విరాళం అందించారు. ప్రణేశ్‌కుమార్ 37,97,508రూపాయలు డిడిలను శుక్రవారం సాయంత్రం టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి తిరుమలలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్‌బ్యాంకు జోనల్‌మేనేజర్ ఎం.సెల్వరాజ్, డిప్యూటీ జోనల్ మేనేజర్ ఇందిరా, తిరుమల శాఖ బ్రాంచ్‌మేనేజర్ రాఘవేంద్ర పాల్గొన్నారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

శ్రీపద్మావతీ అమ్మవారి సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సందీప్ మెహతా

తిరుచానూరు డిసెంబర్ 19 ప్రభాతవార్త

తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారిని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సందీప్ మెహతా శుక్రవారం దర్శించుకున్నారు. శ్రీ పద్మావతీ అమ్మవారి దర్శనానంతరం తీర్థప్రసాదాలను టిటిడి జేఈవో శ్రీ వి.వీరబ్రహ్మం అందించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో శ్రీ దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీ రమేష్, ఏవీఎస్వో శ్రీ రాధాకృష్ణ, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ చలపతి , ఆలయ అర్చకులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

టీచర్లపై ఒత్తిడి తగదు

- డిఇఓ కార్యాలయం ఎదుట యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన

డిఇఓ కార్యాలయం ఎదుట నిరసన అనంతరం డిఇఓను కలిసి వినతిపత్రం అందిస్తున్న యుటిఎఫ్ నాయకులు.

చిత్తూరు, డిసెంబర్ 19 ప్రభాతవార్త:

బోధనేతర కార్యక్రమాల పేరుతో నిరంతరం ఉపాధ్యాయులపై ఒత్తిడి చేయడం తగదని రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి జివి రమణలు పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట శుక్రవారం సాయంత్రం యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శులు కెఎస్ఎస్ ప్రసాద్, జివి రమణలు మాట్లాడుతూ విద్యాశాఖను నాన్ వెకేషన్ శాఖగా మార్చాలని కొన్ని ఉపాధ్యాయ సంఘాలు గతంలో విద్యాశాఖ కమీషనర్‌కు ప్రాతినిధ్యం చేస్తే విద్యాశాఖను నాన్ వెకేషన్ శాఖగా మార్చలేమని ప్రభుత్వం పేర్కొందన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో విద్యను బోధించాల్సిన ఉపాధ్యాయులను రోజుకో స్కీమ్ పేరుతో ఒత్తిడి తీసుకువస్తుండటం, ఆదివారాలు, రెండవ శనివారం, పండుగ సెలవుల్లో పని చేయించడం పట్ల తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. టెన్త్ పాఠ్యాంశాలు బోధించే ఉపాధ్యాయులకు సెలవులు ఇవ్వకుండా ఇబ్బందికి గురి చేస్తున్నారని వారు విమర్శించారు. టెన్త్ ఉత్తీర్ణత 100 శాతం పేరుతో ప్రతి రోజు సాయంత్రం పరీక్షలు నిర్వహించి మార్కులను అప్లోడ్ చేయాలని ఒత్తిడి చేయడంతో ఉపాధ్యాయులు తీవ్ర మానసిక ఒత్తిడికి లోనవుతున్నారన్నారు. అననుకూల వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వం ఇచ్చిన సెలవులను సైతం 220 పనిదినాలు వున్నా 2వ శనివారం పని చేయాలనే నిబంధన పెట్టి విద్యా క్యాలెండర్ అమలు చేయలేని దీనస్థితిలో విద్యాశాఖ వుందన్నారు. నిరసన అనంతరం యుటిఎఫ్ నాయకులు డిఇఓను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యుటిఎఫ్ అధ్యక్షులు ఎం.సోమశేఖర్‌నాయుడు, ప్రధాన కార్యదర్శి మణిగండన్, నాయకులు రెహానాబేగం, రెడ్డప్పనాయుడు, ఎస్‌పి బాషా, సిపి ప్రకాష్, కృష్ణమూర్తి, ఏకాంబరం, దక్షిణామూర్తి, పార్థసారథి, ఈశ్వర్, మహేంద్ర, ఎంవి రమణ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి చిత్తూరు అధ్యక్షుడి నియామకంపై

భగ్గుమంటున్న క్యాడర్

పార్టీ పని అయిపోయిందంటున్న నేతలు

చిత్తూరు, డిసెంబరు 19 ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షుడిగా సిహెచ్. షణ్ముగరెడ్డి నియామకంపై లోక్‌సభ పరిధిలోని నియోజకవర్గాలతో పాటు ముఖ్యంగా నగరి నియోజకవర్గంలోని పార్టీ క్యాడర్ భగ్గుమంటోంది. నగరి నియోజకవర్గం పుత్తూరు మునిసిపాలిటీలోని ఒకటో వార్డుకు చెందిన షణ్ముగరెడ్డిని నగరి నియోజకవర్గంలోనే సగం మందికి తెలియదని ఇప్పటి వరకూ ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసిన అనుభవం లేదని, కనీసం కౌన్సిలర్‌గా కూడా ఎన్నిక కాని వ్యక్తిని పార్టీ అధ్యక్షుడిగా ప్రకటించడంపై పార్టీ శ్రేణులు విస్తుపోతున్నాయి. చిత్తూరు లోక్‌సభ పరిధిలోని కుప్పం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో పాటు అమర్‌నాథ్‌రెడ్డి, దొరబాబు వంటి కాకలు తీరిన నేతలున్న పార్లమెంట్ సెగ్మెంట్‌కు అధ్యక్షుడిగా షణ్ముగరెడ్డి నియామకం ఎంత మాత్రం సమంజసంగా లేదని బహిరంగంగానే వాదిస్తున్నారు. ఇదిలా వుండగా అధ్యక్ష అభ్యర్థికి సంబంధించి అధిష్టానం నుంచి అధికారికంగా ఎటువంటి ఉత్తర్వులు ఇంకా వెలువడకపోయినప్పటికీ, కేవలం మీడియాలో వచ్చిన సమాచారం మేరకు షణ్ముగరెడ్డి ఎంపికపై పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. నగరి నియోజకవర్గంలోనైతే ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ సిఫారసు వల్లే ఇలా జరిగిందని ఆరోపిస్తూ ఎమ్మెల్యేపై కూడా తన అక్కసును వెళ్లగక్కుతున్నారు. లోక్‌సభ నియోజకవర్గ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ఎంపికకు సంబంధించి అధిష్టానం నియమించిన త్రీ మెన్ కమిటీ రిపోర్ట్‌లో అసలు షణ్ముగరెడ్డి పేరు లేదని చెబుతున్నారు. అయితే ఐవిఆర్ఎస్ ఎంపిక విధానంలో మాత్రం ప్రస్తుత అధ్యక్షుడు సి.ఆర్.రాజన్, ప్రస్తుతం బిసి సెల్ అధ్యక్షుడిగా కొనసాగుతున్న షణ్ముగరెడ్డి పేర్లు వచ్చాయి. చిత్తూరు పార్లమెంట్ పరిధిలోని పుంగనూరు, పూతలపట్టు వంటి కొన్ని నియోజకవర్గాల్లో 90 శాతం మందికి షణ్ముగరెడ్డి ఎవరో తెలియని నేపథ్యంలో రాజన్‌కే అధ్యక్ష పదవి ఇవ్వాలని అధిక శాతం మద్దతు లభించింది. అయినప్పటికీ మీడియాలో రాష్ట్రంలోని మిగిలిన లోక్ సభ నియోజకవర్గాలతో పాటు చిత్తూరు లోక్‌సభ సెగ్మెంట్‌కు షణ్ముగరెడ్డి పేరు ప్రచారంలోకి రావడంతో... అధిష్టానం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఐవిఆర్ఎస్ విధానంలో లోపం వుందని క్యాడర్ భావిస్తోంది. పార్టీ కేంద్ర కార్యాలయంలో ఐవిఆర్ఎస్ నిర్వహించే యంత్రాంగం ప్రలోభాలకు లోబడుతోందా అనే అనుమానాన్ని నాయకులు, కార్యకర్తలు వ్యక్తపరుస్తున్నారు. అన్నింటి కంటే ముఖ్యంగా గత నెలలో జరిగిన పుత్తూరు పట్టణ పార్టీ అధ్యక్ష ఎన్నికల్లో గాలి జీవరత్నంనాయుడు, షణ్ముగరెడ్డి పోటీ పడగా 90 శాతానికి పైగా క్యాడర్ జీవరత్నంనాయుడుకు సపోర్ట్ చేస్తూ ఆయనను పట్టణాధ్యక్షుడిగా ఎన్నుకుంది. పుత్తూరు పట్టణ పార్టీ అధ్యక్ష ఎన్నికల్లోనే పది శాతం కూడా మద్దతు లభించని షణ్ముగరెడ్డిని ఏ విధంగా పార్లమెంట్ విభాగం అధ్యక్షుడిగా నియ మిస్తారని నాయకులు రగిలిపోతున్నారు. పుత్తూరు పట్టణంలో వున్న పార్టీలోని రెండు, మూడు వర్గాల్లో ఏ వర్గంతోనూ ఆయనకు సత్సంబంధాలు లేవని, ఎవరినీ కలుపుకుని వెళ్లరని ఆరోపిస్తున్నారు. ప్రధానంగా లోక్‌సభ నియోజకవర్గ స్థాయిలో పార్టీలో సీనియర్‌నాయకులను సమన్వయం చేసుకోవడంలో గాని, పార్టీ కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి ఆర్థికంగా తగిన స్తోమతు లేని వ్యక్తికి అధ్యక్ష ఎంపికలో అవకాశం కల్పించడం పట్ల పార్టీలో అత్యధిక శాతం మంది పార్టీ పని అయిపోయిందని, అందువల్లే అధిష్టానం ఇటువంటి నిర్ణయాలు తీసుకుంటోందని పెదవి విరుస్తున్నారు. పార్టీ అధ్యక్ష ఎంపికలో కుల సమీకరణాలు చూడకుండా పార్టీని పరిపుష్టంగా నిర్వహిస్తూ లోక్‌సభ నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసే సమర్థత వున్న వ్యక్తికే కుల, వర్గాలకు అతీతంగా పదవిఇస్తే బాగుంటుందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. అధిష్టానం తగిన వ్యక్తికి అధ్యక్ష పదవి ఇచ్చి క్యాడర్‌లోని ఆగ్రహ జ్వాలలను ఆర్పాల్సిన అవసరం కనిపిస్తోంది.

ప్రజల గుండెల నుంచి గాంధీని చెరపలేరు

శ్రీకాళహస్తి డిసెంబర్ 19 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి మహాత్మా గాంధీ గారి పేరును తొలగించిన నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణం నందు గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నల్ల రిబ్బన్లు కట్టుకొని జిల్లా డిసిసి అధ్యక్షులు బాల గురవం సారథ్యంలో నిరసన తెలిపారు. అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ నేడు సమాజంలో ప్రజల మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నటువంటి మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీని భారతదేశ స్వాతంత్రం కోసం సర్వం ధారపోసిన మహనీయుడు గాంధీ ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల మహానేత గాంధీ గారని, రాబోవు రోజుల్లో దేశ కరెన్సీ నందు కూడా గాంధీ బొమ్మను తీసివేస్తారేమోనని సందేహం వ్యక్తం చేశారు. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ భారతదేశ జాతిపిత ప్రపంచ దేశాలకు అహింసా శాంతి సందేశాలను తెలియజేసిన దార్శినికుడు స్వాతంత్రం వచ్చేవరకు అలుపెరగని పోరాటం చేసి స్వాతంత్ర్య తీసుకువచ్చినటువంటి మహనీయుడు, జాతిపితగా ప్రతి ప్రతి ఒక్కరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయినటువంటి మహానేత గాంధీ గారిని అవమానపరుస్తూ నేడు పార్లమెంట్లో బిల్లును ప్రవేశ పెట్టడం యావత్ భారత దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీయటమే లక్ష్యంగా నేటి ప్రభుత్వాల చర్యలు ఉన్నాయని తెలిపారు. శ్రీ కాళహస్తి మండల అధ్య క్షులు సురేంద్ర రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు రాహుల్ రాయల్, శ్రీకాళహస్తి మండల యువజన అధ్యక్షులు నవీన్, రేణిగుంటమండల యువజన అధ్యక్షులు ఆసిఫ్, నాగరాజు,అల్లావుద్దీన్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మేలు కలిగేలా

అధికారులు పనిచేయాలి

- ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్
- లింగనిర్ధారిత ఉచిత వీర్యం ప్రాజెక్ట్ పూర్తి చేయాలి..
ఆహాలు సర్వే పేరిట జాప్యం తగదు !!

కుప్పం, డిసెంబర్ 19 ప్రభాతవార్త

సిఎం చంద్రబాబునాయుడు సొంత నియోజకవర్గంలో పశుసంవర్ధక శాఖ అధికారులు, అనిమల్ హజ్బెండరీసహాయకులు (ఆహ)లు రైతులకు మేలు కలిగేలా పనిచేయాలని ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. శుక్రవారం కడ కార్యాలయంలో ఆయన ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు, ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్‌తో కలసి సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు కుప్పంలో పైలట్ ప్రాజెక్టు కింద ఆవులకు ఉచితంగా లింగనిర్ధారిత వీర్యం ప్రాజెక్టు చేపట్టారన్నారు. ఈ ప్రాజెక్టు మొదలై తొమ్మిది నెలలవుతోందన్నారు. ఈ ప్రాజెక్టును వందశాతం పూర్తిచేయాలనిఆదేశించారు. ముఖ్యమంత్రి ఆశయాన్ని నీరుగార్చరాదని పేర్కొన్నారు. 90వేల దాకా ఉన్న పాడి ఆవులకు మొత్తంగా భీమా చేయించే అవకాశాలు పరిశీలించాలన్నారు. కుప్పంలో 10లక్షల లీటర్ల పాల ఉత్పత్తి అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. కాగా పశువైద్యుడు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అనిమల్ హజ్బెండరీ సహాయకులు వివిధ సర్వేల పేరిట శాఖాపరమైన పనులు పలువురు సక్రమంగా చేయడం లేదన్నారు. ఈవిషయంగా ప్రభుత్వ విప్ కంచర్ల ఎంపిడిఒలతో ఫోన్‌లో మాట్లాడి ఎహెచ్ఎలకు కార్యదర్శులు సర్వే పనులు అప్పగిస్తున్నారా అని ప్రశ్నించారు. దీనిపై పూర్తి సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. ఇప్పటిదాకా 27వేల డోసుల వీర్యాన్ని ఆవులకు వేశామని రాష్ట్రంలోనే కుప్పం నెంబర్‌వన్‌గాఉందన్నారు. సమావేశంలో ఎడి రవిశంకర్, వైస్‌ఛైర్మన్ శరవణ, ఎఎంసి డైరెక్టర్లు సుబ్బు, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి స్మగ్లర్లు అరెస్ట్...

రేణిగుంట డిసెంబర్ 19 ప్రభాతవార్త.

రేణిగుంట పట్టణం సంత గేటు వద్ద రూరల్ సర్కిల్ పరిధిలోని గాజులమండ్యం పోలీసులు చాకచక్యంగా నిఘా పెట్టి ఇద్దరు గంజాయి స్మగ్లర్లను అరెస్టు చేసి వారిని శుక్రవారం రేణిగుంట డిఎస్పి శ్రీనివాసరావు సమక్షంలో రిమాండ్ తరలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి పరివేక్షణలో గంజాయి అక్రమ రవాణాపై నిఘా పెట్టామన్నారు. అందులో భాగంగా రూరల్ సీఐ మంజునాథరెడ్డి, గాజులమండ్యం ఎస్సై నాగరాజు హెడ్ కానిస్టేబుళ్లు మదనమోహన్, సుబ్రహ్మణ్యం, మణి, కానిస్టేబుల్ మునుస్వామి, గోపి, గోవింద రాజులు, శివ కుమార్ రేణిగుంట సంత గేటు వద్ద తనిఖీలు నిర్వహిస్తున్నారన్నారు. అనుమానాస్పదంగా కనిపించిన ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకొని వద్ద ఉన్న నల్లటి ప్లాస్టిక్ కవర్లను తనిఖీ చేయగా వాటిలో నాలుగు కేజీల గంజాయి లభించిందన్నారు. వీరిని అదుపులోకి తీసుకొని విచారించగా తిరుమల బాలాజీ నగర్ కు చెందిన నేలపాటి యశ్వంత్, తిరుపతి మంగళం బీటీ కాలనీకి చెందిన మల్లెల సూర్య గా గుర్తించామన్నారు. వీరు గంజాయి అక్రమ రవాణా చేస్తున్నట్లు ప్రాథమికంగా తేలిందన్నారు. విశాఖపట్నం జిల్లా అరకు ప్రాంతానికి చెందిన పురుషోత్తం అనే వ్యక్తి వద్ద గంజాయి తెచ్చి తిరుపతి రైల్వే స్టేషన్, బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు తేలిందన్నారు. ఈ అక్రమ రవాణా తో సంబంధం ఉన్న మరి కొంతమందిని త్వరలో అరెస్ట్ చేస్తామన్నారు. స్మగ్లర్లను అరెస్ట్ చేయడంలో ప్రతిభ కనపరచిన పోలీసులను ఆయన అభినందించి, రివార్డుల నిమిత్తం ఎస్పీకి నివేదికలు పంపుతామన్నారు.

30 రోజుల్లో న్యాయం : జిల్లా ఇన్చార్జ్ జాయింట్ కలెక్టర్

తిరుపతి కలెక్టరేట్, డిసెంబర్ 19 ప్రభాతవార్త :

జాతీయ వినియోగదారుల వారోత్సవాలు సందర్భంగా జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం ప్రచురించిన " డిజిటల్ న్యాయ పాలన ద్వారా సమర్థ, సత్వర పరిష్కారం " అనే అంశంపై ప్రచురించిన గోడ పత్రికను జిల్లా ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ మౌర్య శుక్రవారం ఆవిష్కరించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వినియోగదారుల కేసుల పరిష్కారాన్ని, సులభతరం, వేగవంతం చేయడానికి సమర్థంగా నిర్వహించడాని కి ఖిఈ జాగృతిఖి డిజిటల్ ప్లాట్ ఫామ్ అని ,ఆన్లైన్లో ఫిర్యాదులు చేసు కొని, తద్వారా తక్కువ ఖర్చుతో న్యాయ అవకాశాలు అందించడానికి ఉద్దేశించబడిన ఈ వ్యవస్థను మరింత పటిష్టం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని, ప్రజల్లో అవగాహన కల్పించి ప్రజలను చైతన్యవంతులు చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. జిల్లా వినియోగదారులసంఘం అధ్యక్షులు ,పి .రాజారెడ్డి, కార్యదర్శి ఎం. శ్రీనివాసులుదేవేంద్ర ,శ్రీనివాసులు నాయుడు , చెంచు రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

ఎపిఎన్జీవో అధ్యక్షుడుగా చెంచురత్నం యాదవ్

శ్రీకాళహస్తి,డిసెంబర్ 19 ప్రభాతవార్త

శ్రీకాళహస్తిలోని కొత్తపేటలోని ఎపిఎన్‌జిఓ భవనంలో శుక్రవారం ఉద్యోగుల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉద్యోగులు కొత్త అధ్యక్షుని ఎన్నికను జరుపుకున్నారు. మూడవ సారి అధ్యక్షుడుగా చెంచురత్నం యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉత్కంఠ భరితంగా జరిగిన ఎన్నికల్లో చెంచురత్నంనే మరోసారి ఎన్నుకోవటం గమనిస్తే ఉద్యోగుల సమస్యలపై ఆయన స్పందనకు నిదర్శనం గా చెప్పవచ్చు. శ్రీకాళహస్తి పరిసరాల్లోని ఉద్యోగులకు ఏ సమస్య వచ్చినా నేనున్నానని ముందుండి పరిష్కరించే చెంచు రత్నం యాదవ్‌ను మూడవ సారి ఎన్నుకున్న తరువాత చెంచురత్నం యాదవ్ మాట్లాడుతూ నేడు ప్రభుత్వంలో ఎన్నో సమస్యలున్నాయి. వాటిని పరిశీలించి పరిష్కరిస్తామని ఉద్యోగులకు అండగా ఉంటామని వివరించారు. రెండు సార్లు ఉద్యోగులు తన పని తనాన్ని చూసిన ఉద్యోగులు మరో సారి తనకు అవకాశం ఇచ్చారని అందుకు ధన్యవాదాలు తెలిపారు.

పరిశుభ్రత లోపిస్తే చర్యలు తప్పవు

-దేవస్థానం ఛైర్మన్, ఈఓలు

కాణిపాకం, డిసెంబర్ 19 ప్రభాతవార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం శ్రీవరసిది వినాయకస్వామివారి దేవస్థానంలో పరిశుభ్రత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని ఆలయ ఛైర్మన్ మణినాయుడు,ఈఓ కె.పెంచల కిషోర్ హెచ్చరించారు. శుక్రవారం దేవస్థానంలో సుడిగాలి పర్యటనల ద్వారా విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా దేవస్థానం ప్రాంగణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి పారిశుద్ధ్యాన్ని పరిశీలించారు. ఈమేరకు ఆలయంలో ప్రతి రోజూ ఆలయంలో పారిశుద్ధ్యంపై తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా వుంచాలని శానిటేషన్ సూపర్‌వైజర్లుకు సూచించారు. అలాగే దేవస్థానం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ దర్శనాలు, ప్రసాద కౌంటర్లు,ను తనిణీ చేస్తూ ఈ సేవలను భక్తులు సద్వినియోగం చేసుకుని త్వరితగతిన స్వామివారి దర్శనం చేసుకునే విధంగా వారికి సిబ్బంది అవగాహన కల్పించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆలయ శానిటేటషన్ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీహరికోట వాసులు పేరుతో భూకబ్జా

- ఇచ్చినవి కొన్ని ఆక్రమించింది మరెన్నో..
- అక్కర పాక చెరువును లేఔట్‌గా మార్చేస్తున్నారు..

దొరవారిసత్రం, డిసెంబర్ 19, ప్రభాతవార్త

అక్కరపాక పంచాయతీ పరిధిలోని కృష్ణాపురం ఎస్టీ కాలనీ సమీపంలో జాతీయ రహదారి దగ్గర శ్రీహరికోట ఏర్పడిన సమయంలో అక్కడ వారికి పునరావాస క్రింద 1970లో కృష్ణాపురం కాలనీ సమీపంలో అక్కరపాక చెరువు (పిడబ్ల్యుడి) పోరంబోకు భూమికి చెందిన 23 సర్వేనెంబర్‌లోని (సుమారు 305 ఏగా విభజించి 30 మందికి పైబడి శ్రీహరికోట నిర్వాసితులకు ఒక్కొక్కరికి ఐదు సీట్లు చొప్పున నివాస స్థలాలు పంపిణీ చేశారు అయితే ఈ స్థలాల్లో ఎవరు కూడా అప్పట్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకపోవడంతో పాటు కన్నెత్తి ఈ స్థలాల వైపు చూసిందిలేదు. భూమి విలువ (సెంటు 2 లక్షలు వరకు) పెరగడంతో సుమారు రెండు సంవత్సరాల నుంచి కొందరు నిర్వాసితులు పట్టాల చేత పట్టుకొని భూ కబ్జాకు పాల్పడుతున్నారు. అసలైన శ్రీహరికోట పునరావస్తుడు ఎవరు దొరవారి సత్రం మండలం పరిధిలోని కృష్ణాపురం గ్రామ సమీపంలో 1970లో ఇంటి పట్టాలు మంజూరు చేసారు. అయితే అసలైన లబ్ధిదారులు కాకుండా అధికారులు అండదండలతో నకిలీ పత్రాలను జెరాక్స్ తో కృష్ణాపురం సమీపంలో ఉన్న అక్కరపాక చెరువును ఆక్రమించుకొని సుమారు 100 మంది పైగా కంచులు వేస్తున్నారు. అయితే వాస్తవానికి అసలైన శ్రీహరికోట పునరావాసులు కాకుండా ఎవరికి తోచిన విధంగా వారు ఆక్రమించుకుంటున్నారు. మరి కొందరైతే ఏకంగా ఇంటి స్థలాలను దళారులు ద్వారా మరొకరికి అమ్మి లక్షలను పోగు చేసుకుంటున్నారు అని పలువురు ఆరోపిస్తున్నారు స్థానిక అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం ఏంటని పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి దొరవారిసత్రం మండలం నెలబల్లి నేషనల్ హైవే ప్రక్కనున్న వ్యవసాయ మార్కెట్ ఎనక భాగమున సర్వే నెంబర్ 27, 28 సుమారు రెండు కోట్లు విలువ చేసే రెండు ఎకరాల భూమిని భూస్వామి భూకబ్జా చేస్తున్న చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న రెవెన్యూ అధికారులు భూ కబ్జాలు పరంపరం కొనసాగుతూనే ఉన్నాయి ఎక్కడ చూసినా భూ కబ్జాదారులు రెచ్చిపోతున్న అడ్డుకట్ట వేయాలని స్థితిలో రెవిన్యూ అధికారులు ఉండడం ఏంటని పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిని రక్షించాలని కొందరు కోరుకుంటున్నారు.

ఇంటర్మీడియట్ పరీక్షల సంస్కరణల పట్ల విద్యార్థులను చైతన్య పరచండి: ఆర్ఐఓ

తిరుపతి విద్య,డిసెంబర్ 18 ప్రభాత వార్త

తిరుపతి ఇంటర్మీడియట్ బోర్డు ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ పరీక్షలు ఫిబ్రవరి 2026 నిర్వహణలో చేపట్టిన నూతన సంస్కరణలపై అవగాహన సదస్సు తిరుచానూరు లోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని తిరుపతి జిల్లా ఇంటర్మీడి యట్ విద్యాశాఖాదికారి, ప్రాంతీయ పర్యవేక్షణ అదికారి జి.రాజ శేఖర్ రెడ్డి ప్రారంబించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటర్మిడియట్ విద్యా సంస్కరణల పట్ల ప్రిన్సిపల్స్, అధ్యాపకులు అందరూ అవగాహన కలిగి వుండాలని కోరారు. 2026 ఫిబ్రవరిలో జరగబోయే పరీక్షల పట్ల విద్యార్థులను చైతన్య పరచాలి అని కోరారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ బోర్డు,తాడేపల్లి నుంచి రీసోర్స్ పర్సన్ గా వచ్చిన బి. చాణిక్యుడు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం నుంచి ఇంటర్మీడియట్ విద్య లో చేపట్టిన వివిద సంస్కరణలను గురించి విపులంగా వివరించడమైనది. ఇందులో బాగంగా, కొత్తగా చేపట్టబడిన, సిలబస్ మార్పులు, ఎలక్టివ్ సబ్జెక్టులు మరియు సైన్స్ విద్యార్థుల కోరకు కల్పించబడిన అడిషనల్ సబ్జెక్టులను గురించి వివరించడమైనది. ఈ కార్యక్రమానికి తిరుపతి జిల్లాకు చెందిన ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు చెందిన ప్రిన్సిపాళ్ళు, అద్యాపకులు , పరీక్షల నిర్వహణ బాద్యులు అందరూ పాల్గొన్నారు.

రచ్చబండ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

కల్లూరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త పులిచెర్ల మండలంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 21వ తేదీ ఆదివారం రచ్చబండ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పులిచెర్ల మండలం వైసీపీ అధ్యక్షులు నాదముని రెడ్డి కోరారు. మండలంలోని 25 గ్రామ పంచాయతీలలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరపాలని. అలాగే ప్రజా సమస్యలను గుర్తించాలని కోరారు.

రేపు పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలి

పూతలపట్టు, డిసెంబర్ 19, ప్రభాతవార్త పూతలపట్టు పి. కొత్తకోట సమీపాన సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు పల్స్ పోలియో బూత్ మెంబెర్స్‌కు మీ ఏరియాలోని 0 నుండి 5 సంవత్సరాల పిల్లలందరికి పోలియో చుక్కలు వేయాలని ఉదయం 6 గంటలకు మీ బూత్‌లో ఉండి విజయవంతం చేయాలన్నారు. పూతలపట్టు మండలంలో 3389 మంది పిల్లలు ఉన్నారని 24 పల్స్ పోలియో బూత్‌లు, రెండు రోట్‌లు ఒక మొబైల్‌లు ట్రాన్సిస్ట్ ఒక మొబైల్ ఉంటుంది అని తెలిపారు. ఆదివారం తప్పిపోయిన పిల్లలకు ఇల్లు ఇల్లు తిరిగి పిల్లలకు పోలియో చుక్కలు వేయాలని తెలిపారు.

ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్‌ధారణ

– విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టిన ఇన్స్‌పెక్టర్లు

చిత్తూరు, డిసెంబర్ 19 ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదాలను కట్టడి చేసి ప్రజల ప్రాణాలు రక్షించడానికి ప్రతి ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ మహేశ్వర్, ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ లక్ష్మీనారాయణ, టుటౌన్ ఇన్స్‌పెక్టర్ నెట్టికంఠయ్యలు పేర్కొన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలో పోలీసులు రెండు వారాల పాటు రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా శుక్రవారం వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ మహేశ్వర్ చిత్తూరు నగర పరిధిలో హెల్మెట్ ధారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ లక్ష్మీనారాయణ ప్రజలకు అవగాహన కల్పించగా టుటౌన్ ఇన్స్‌పెక్టర్ నెట్టికంఠయ్య సంతపేట కూడలిలో సిబ్బందితో కలిసి హెల్మెట్ ధారణపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

గుడిపాల, డిసెంబర్ 19 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కేంద్రీకరించాలని జీజెఎం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్ గురజాల చెన్నకేశవులునాయుడు పేర్కొన్నారు. బెంగళూరు వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, జీజెఎం చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. మండల పరిధిలోని గ్రామాల్లో వున్న అత్యధికులు ఈ శిబిరానికి తరలివచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. గుండెకు సంబంధించిన ఇసిజి, ఎకో, రక్తపరీక్షలు ఉచితంగా చేసి అవసరమైన రోగులకు మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ శిబిరంలో 120 మంది రోగులు వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైదేహి ఆసుపత్రి కో-ఆర్డినేటర్ డాక్టర్ లోకేష్ భరణి, సింగిల్‌విండో చైర్మన్ ప్రతాప్‌నాయుడు, ప్రధాన కార్యదర్శి బాలసుబ్రమణ్యం, ఎంపిటిసీ హరిప్రసాద్, నాయకులు బాలాజీ నాయుడు, శంకర్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

పరీక్షల్లో ఉత్తమ మార్కులు వచ్చేలా బోధన

– జిల్లా విద్యాశాఖ అధికారి రాజేంద్రప్రసాద్

యాదమరి, డిసెంబర్ 19 ప్రభాతవార్త: ప్రతి విద్యార్థికి పరీక్షల్లో ఉత్తమ మార్కులు వచ్చేలా వారికి బోధన చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రాజేంద్రప్రసాద్ ఉపాధ్యాయులను ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ అధికారి రాజేంద్రప్రసాద్ శుక్రవారం ఉదయం 7.50 గంటలకు 14 కండ్రిగ ఉర్దూ హైస్కూల్, అనంతరం యాదమరి జడ్పీ ఉన్నత పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో టెన్త్ విద్యార్థులకు జరుగుతున్న వంద రోజుల కార్యక్రమంను డిఇఓ పరిశీలించారు. విద్యార్థులు రాసిన స్లిప్ టెస్ట్ పేపర్లను డిఇఓ పరిశీలించి ప్రత్యేక తరగతులకు ప్రతి ఒక విద్యార్థి హాజరై చక్కగా చదుకోవాలన్నారు. మండల విద్యాశాఖ అధికారి హెచ్‌ఎల్‌ఎన్ ప్రసాద్, హెడ్మాస్టర్ హేమలత, ఉపాధ్యాయులు మధు, తులసీ ప్రసాద్, విజయకుమార్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి..సంక్షేమం ప్రజల్లో తీసుకెళ్లాలి

– ప్రభుత్వ విప్‌డా॥ కంచర్ల శ్రీకాంత్

కుప్పం,డిసెంబర్ 19 ప్రభాతవార్త సిఎం చంద్రబాబు నాయుడుచేపడుతున్న అభివృది ్ధ, స ంక్షేమ కార్యక్రమా లను ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ సూచించారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలోమండలఅధ్యక్షుడురాజగోపాల్ నేతృత్వంలో గ్రామీణ మండల పార్టీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రైతుల కోసం కుప్పానికి సిఎం చంద్రబాబు కృష్ణా జలాలు తీసుకువ చ్చారన్నారు. అలాగే సూపర్ సిక్స్ పథకాలు అమలుచేస్తున్నారన్నారు. కుప్పంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఈవిషయం ప్రజలకు తెలియాలన్నారు. 2203కోట్లతో ఏడు పరిశ్రమలు వస్తున్నాయన్నారు. ఇరవై వేలదాకా ఉద్యోగాలు స్థానికులకే లభిస్తాయన్నారు. అనంతరం వివిధ అంశాలపై చర్చించారు. సమావేశంలో ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, టిటిడి డైరెక్టర్ వైద్యం శాంతారాం, ఎపిఐఐసిడైరెక్టర్ ప్రేమ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ధనశేఖర్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

సౌత్‌జోన్ అంతర్ వర్సిటీ పోటీలకు కెడిసి విద్యార్థి

కుప్పం,డిసెంబర్ 19 ప్రభాతవార్త స్థానిక కుప్పం డిగ్రీ కాలేజ్‌లో బికాం ఫైనలియర్ చదువుతున్న రేవంత్‌కుమార్ అంతర్ వర్సిటీ టేబుల్ టెన్నిస్ పోటీలకు సంబంధించి తిరుపతి ఎస్వీయుజట్టుకు ఎంపిక య్యాడు. డిసెంబర్ 25నుంచిఈ టోర్నీ చెన్నై అమెట్ యూనివర్సిటీలో జరుగుతుంది. ఈ సందర ్భంగా రేవంత్‌ను కాలేజ్ ఛైర్‌పర్సన్ శా ంత నాగరాజ్, వైస్ ఛైర్మన్‌సాగర్ రాజ్ అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధారాణి, పి.డి. సుధాకర్ పాల్గొన్నారు.

టౌన్‌బ్యాంక్‌లో కొత్త డిపాజిట్లకు అత్యధిక వడ్డీరేట్లు - మేనేజర్ పట్టాభి శివ

కుప్పం,డిసెంబర్ 19 ప్రభాతవార్త కుప్పంలోని సహకార టౌన్‌బ్యాంక్ లోకొత్త డిపాజిట్ దారులకు అత్యధిక వడ్డీరేట్లు అందించడం జరుగు తోందని మేనేజర్ పట్టాభి శివ తెలిపారు. బ్యాంకు వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో 444 రోజుల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 7.75శాతం వడ్డీ, సీనియర్ సిటిజన్లకు 8.25శాతం మేర అత్యధికంగా వడ్డీ చెల్లించడం జరుగుతుందన్నారు. కొత్త డిపాజిట్‌దారులకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందన్నారు. రెన్యువల్ డిపాజిట్లకు వర్తించదన్నారు. 31.03.2026వరకు ఈ పథకం అమలులో ఉంటుందన్నారు. ఒక లక్ష రూపాయలకు సుమారు 9250రూ.ల వడ్డీ లభిస్తుందన్నారు. వివరాలకు 9390383660నెంబరును సంప్రదించాలని కోరారు.

నాణ్యమైన విద్యుత్ సేవలే రెస్కో లక్ష్యం

కుప్పం,డిసెంబర్ 19 ప్రభాతవార్త రైతులు, ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించడమే కుప్పం గ్రామీణ విద్యుత్ సహకార సంఘం (రెస్కో) లక్ష్యమని ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, పికెఎం ఉడా ఛైర్మన్ బిఆర్ సురేష్‌బాబు, రెస్కో ఛైర్మన్ ప్రతాప్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక అమరావతి కాలనీ సమీపంలో ప్రజల సౌకర్యార్థ ం నూతన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఇదివరకే అమరావతి కాలనీలో ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణంకు చర్యలు చేపట్టామని వీధిలైట్లు ఏర్పాటుచేయించామన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ కన్నన్, రెస్కో డైరెక్టర్లు ఆర్యుగం , తులసినాథ్, శివ, అమీర్, కడ సభ్యుడు రాజ్‌కుమార్, కౌన్సిలర్ సోమశేఖర్, కార్పోరేషన్ డైరెక్టర్ తిరుమగళ్, మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, నేతలు డికెపల్లి మణి, వేలు, అల్లాబకష్, గని, ఇరా ఫ్రాన్, నాగభూషణం, కృష్ణన్, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విడిపోయిన ఏనుగుల గుంపు.. అటవీ సరిహద్దుల్లో మకాం

కుప్పం,డిసెంబర్ 19 ప్రభాతవార్త తమిళనాడు నుంచి వచ్చినమూడు ఏనుగుల గుంపు విడిపోయి సంచరిస్తున్నట్లు ఎఫ్‌ఆర్వో జయశంకర్ తెలిపారు. మూడు ఏనుగుల్లో రెండు ఏనుగులు ఓ జంటగా మరో ఒంటరి ఏనుగు అటవీ సరిహద్దు గ్రామాలైన పందా ్యలమడుగు, ననియాల అటవీ ప్రాంతంలో స ంచరిస్తున్నట్లు చెప్పారు. మరో ఐదు ఏనుగులు తమిళనాడు వెల్దుర్తి ప్రాంతంలో ఉన్నాయన్నారు.

హెల్మెట్ ధారణపై అవగాహన ర్యాలీ

పెద్దపంజాణి,డిసెంబర్ 19 ప్రభాతవార్త ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని కోరుతూ ఎస్సై మారెప్ప అధ్వర్యంలో విద్యార్థులు మండల కేంద్రంలో ర్యాలీ చేపట్టారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపడం మానుకోవాలన్నారు. అలాగే సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేయరాదని, అతివేగంతోవాహనాలు నడపరాదన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ ్వరాదని కోరారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం ఢీకొని భక్తుడికి గాయాలు

సదుం డిసెంబర్ 19 ప్రభాతవార్త తిరుమలకు పాదయాత్రగా వెళ్తున్న ఒక భక్తుడిని ద్విచక్ర వాహనం ఢీకొని తీవ్రంగా గాయపడిన సంఘటన సదుం మండలంలో జరిగింది. సదుం పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఈనెల 18వ తేదీ మధ్యాహ్నం సుమారు 12.45 గంటల ప్రాంతంలో కర్ణాటక రాష్ట్రం చింతామణి తాలూకా, బోడంపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ కుమారుడు కళ్యాణ్ కుమార్(25) అతను తన స్నేహితులతో కలిసి తిరుమల కి పాదయాత్రగా వెళుతున్నాడు. మండల పరిధిలో అంకాలమ్మ గుడి సమీపంలో పీలేరు తిరుపతి ప్రధాన రహదారిలో మదనపల్లికి చెందిన హేమంత్ కుమార్ అను అతను స్కూటీని నిరక్ష ్యంగా నడుపుకుంటూ వచ్చాడు. నడుచుకుంటూ వెళుతున్న కళ్యాణ్ కుమార్ ను ఢీకొ ట్టాడు. దీనితో కళ్యాణ్ కుమార్ తలకు బలమైన రక్త గాయమైనది. వెంటనే తోటి భక్తులు అతనిని పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి ప్రథమ చికిత్స చేయించి రుయా హాస్పిటల్ కి తీసుకెళ్లారు. దీనిపై కళ్యాణ్ కుమార్ తల్లి నాగమ్మ ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఇ సైకిల్‌తో... భవిష్యత్తు మిరాకిల్

పుంగనూరు, డిసెంబర్ 19 ప్రభాతవార్త ఇ సైకిల్ భవిష్యత్తును నిర్దేశిస్తుందని... అందరూ ఈ సైకిల్ పై అవగాహన పెంచుకోవాలని మెప్మా ఆర్పి సావిత్రి అన్నారు. శుక్రవారంపట్టణంలోని 25వ వార్డులో మహిళలకు ఇ సైకిల్ వినియోగంపై అవగాహన నిర్వహించారు. ఇసైకిల్ ఉపయోగాలు, వినియోగ విధానం, మహిళలకు అందుబాటు, ప్రభుత్వ పథకాలు వివరించారు. ప్రభుత్వ పథకాల వల్ల ఇ సైకిల్ ను పొందవచ్చని అని తెలిపారు ఈ అవగాహన వార్డు మహిళలు రేష్మ, పద్మావతమ్మ, సంపూర్ణమ్మ, సుబ్బన్న, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

జీవన ఎరువులపై క్షేత్ర అవగాహన

పుంగనూరు రూరల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త మండలంలోని చదళ్ల రైతు హరినాథ్ రెడ్డి పొలంలో శుక్రవారం జీవన ఎరువుల వినియోగాలపై రైతులకు క్షేత్రస్థాయి అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైతులు హాజరై అవగాహన పొందారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ జీవన ఎరువులు వినియోగించిన పంటను ప్రత్యక్షంగా పరిశీలించామని తెలిపారు. జీవన ఎరువుల వాడకంతో మొక్కలు వేగంగా ఎదిగి, ఆకులు పచ్చగా, ఆరోగ్యంగా ఉన్నాయని రైతులు తెలిపారు. రసాయన ఎరువులతో పోలిస్తే జీవన ఎరువులు పంటకు మేలు చేస్తాయని, నేల సారవంతం పెరుగుతుందని రైతులు పేర్కొన్నారు. అదేవిధంగా కాలీఫ్లవర్ సాగులో జీవన ఎరువులు వాడటం వల్ల నాణ్యమైన దిగుబడి వస్తుందని రైతులు వెల్లడించారు. ఈ రైతు అవగాహన సదస్సు బయోఫ్యాక్టర్ ఆర్ఎం గంగాధర్ నాయుడు ఆధ్వర్యంలో జరిగింది. బయోఫ్యాక్టర్ ప్రతినిధులు జీవన ఎరువుల ప్రయోజనాలు, వినియోగ విధానాన్ని రైతులకు వివరించారు. రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బయోఫ్యాక్టర్ ఆర్ఎం గంగాధర్ నాయుడు, ఇన్‌టి సుదర్శన్ నాయుడు, ఎస్.బి. ఉదయ్ కుమార్, తదితర రైతులు పాల్గొన్నారు.

పేదల కోసం పద్మ సుగుణ చారిటబుల్ ట్రస్ట్

పుంగనూరు రూరల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త సమాజంలోని అవసరాలను గుర్తించి సేవా భావంతో పద్మ సుగుణ చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ అధ్యక్షురాలు మధుబాల తెలిపారు. శుక్రవారం పుంగనూరు పట్టణంలోని మేలు పట్ల ప్రాంతంలో నివసిస్తున్న నిరాశ్రయులు, పేద కుటుంబాలకు చెందిన సుమారు 100 మందికి దుప్పట్లు, చీరలను పంపిణీ చేశారు. చలికాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆమె తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా ట్రస్ట్ తరపున పేదల సంక్షేమం కోసం నిరంతరంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాలకు అండగా నిలవడమే తమ ప్రధాన లక్ష ్యమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని ఆమె తెలిపారు.

23న సినీ నటి, జబర్దస్త్ యాంకర్ అనసూయ పలమనేరుకు రాక

పలమనేరు, డిసెంబర్ 19 ప్రభాతవార్త: ప్రముఖ సినీ నటి, జబర్దస్త్ యాంకర్ అనసూయ భరద్వాజ్ ఈ నెల 23న ఉదయం 11 గంటలకు పలమనేరుకు విచ్చేస్తున్నారు. ఏడాది క్రితం కూడా ఈమె షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి పలమనేరుకు వచ్చారు. అలాగే ఈ సారి కూడా పలమనేరులోని మదనపల్లె రోడ్డులోని మరోషాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి వస్తున్నారు. పలమనేరులో ఈ విషయం హాట్‌టాపిక్‌గా మారింది. నిర్వాహకులు ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చురుగ్గా నిర్వహిస్తున్నారు.

పలమనేరులో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పలమనేరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త: పలమనేరు టౌన్‌లో విద్యుత్ ఈస్ట్ ఫీడర్‌లో మరమ్మత్తుల కారణంగాఈనెల20నఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఎఇఆపరేషన్ఇ.అర్జునఒప్రకటనలోతెలిపారు. పలమనేరు అర్బన్‌లోని వినాయకనగర్, గంటావూరు, ఇంద్రానగర్,వైఎస్ఆర్‌నగర్‌లో విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు సహకరించాలని కోరారు.

గుండెజబ్బు బాలునికి పుట్టిన రోజు వేడుకలు

పలమనేరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త: పలమనేరు హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో స్థానిక అయ్యాకణ్ణు వీధిలోని అనాథపిల్లల పాఠశాలలో గుండె జబ్బు బాలునికి శుక్రవారం పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. పెద్దపంజాణి మండలం రాయలోపేటకు చెందిన గౌతమ్ అనే బాలుడు గుండెజబ్బుతో బాధపడు తున్నాడు, తల్లిదండ్రులు లేని అనాథ అయిన ఇతను పెద్దతల్లి పోషణలో ఉండేవాడు. చికిత్సలు చేయ డానికి తగిన స్థోమతలేక పెద్దతల్లి 6 నెలల క్రితం పలమనేరులో అనాథ పిల్లల పాఠశాలలో చేర్పించింది. అప్పటి నుండి పాఠశాలలో ఉంటున్న ఈ బాలునికి హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు శుక్రవారం పట్టిన రోజు వేడుకలునిర్వహించారు. మధ్యాహ్నంపాఠశాల నిర్వాహకులకు తోటిపిల్లలకు భోజనాలు కూడా ఏర్పాటు చేశారు.

హెల్మెట్ ధారణపై అవగాహన

పలమనేరు, డిసెంబర్ 19, ప్రభాతవార్త: ద్విచక్రవాహన దారులు హెల్మెట్ ధారణపై పలమనేరు, గంగవరం సిఐ ప్రసాద్ అవగాహన కల్పించారు. మదనపల్లె రోడ్డులో గురువారం రాత్రి వాహనాల తనిఖీ చేస్తూ ద్విచక్రవాహన దారులకు హితోపదేశం చేశారు. హెల్మెట్ లేకుండా వాహనం నడపడం ప్రమాదకరమని హెచ్చరించారు. దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులని భార్య పిల్లలకు దిక్కెవరని ప్రశ్నించారు. తలపై హెల్మెట్ ఉన్నంత మాత్రాన ఏ మవుతుందని ప్రాణాలు కాపాడుకోవడానికి ఇది ఒక భాధ్యతగా గుర్తించాలని సూచించారు. ఒక వేళ రహదారిపై వెళ్ళే అమాయక ప్రజలకు తగిలితే పరిస్థితి ఏమిటని, హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే జరిమానాలు వేస్తాం చెల్లిస్తారు, వెళ్ళి పోతారు కానీ అంతటితో ప్రమాదాలు ఆగవు కదా అని హితవు పలికారు. ఇకనైనా హెల్మెట్‌లు ధరించి మీ ప్రాణాలతో పాటు ఎదురుగా వచ్చే వారి ప్రాణాలు కూడా కాపాడండడని సూచించారు.

మండల ఎస్‌టియు కార్యవర్గం ఏకగ్రీవం

పాలసముద్రం, డిసెంబర్ 19 ప్రభాతవార్త గత కొన్ని రోజులకు ముందు జిల్లా స్థాయి ఎస్టీయు కార్యవర్గం నియామకంలో మండలంలో కొంత మందికి చోటు దక్కింది. మిగిలిన వారికి మండల స్థాయిలో ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. వివరాల్లోకి వెళ్ళగా ఎస్టియు మండల అధ్యక్షులుగా వి.వెంకటేశన్, మండల ప్రధాన కార్యదర్శిగా ఎం కే శ్యామలమ్మ, మండల ఆర్థిక కార్యదర్శిగా జి నాగరాజు జిల్లా కౌన్సిలర్లుగా కుమార్, ప్రకాష్ మహిళా కన్వీనర్ గా డీకే దుర్గ, మైనారిటీ కన్వీనర్ గా ఎస్తర్ రాణి, ఉపాధ్యాయ వాణి కన్వీనర్ గా నరేష్ ,సిపిఎస్ కన్వీనర్ గా దేవరాజ్ లు ఏకగ్రీవంగా ఎంపికయ్యారని జిల్లా ఉపాధ్యక్షులు కోదండయ్య తెలిపారు. మండల అధ్యక్షుడు వి వెంకటేశన్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించుటకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. పలువురు రాష్ట్ర , జిల్లా ఎస్‌టియు నాయకులు వారికి అభినందనలు తెలియజేశారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయండి .డాక్టర్ సుమంత్

యర్రావారిపాలెం, డిసెంబర్ 19, ప్రభాతవార్త యర్రావారిపాలెం మండలం నెరబైలు పి ఎచ్‌సి పరిధిలోని ఏఎన్ఎమ్‌లు ఆశవర్కర్‌లు, అంగన్వాడీ వారికి డాక్టర్ సుమంత్, ఆరోగ్య విస్తరణ అధికారి నరసింహ ప్రసాద్ ఆధ్వర్యంలో శిక్షణకార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ సుమంత్ మాట్లాడుతూ 0 నుంచి 5 సంవత్సరాల వరకు ఉన్న పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని తెలియజేసారు. పోలియో చుక్కలు వేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్త ల గురించి తెలిపారు. ఆరోగ్యవిస్తరణ అధికారి నర్సింహాప్రసాద్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కాపాడటమే మనబాధ్యత అని అందులో భాగంగా ప్రభుత్వం ఆదేశాలతో పోలియో చుక్కలు కార్యక్రమం లో సిబ్బంది విధిగా పాల్గొని విజయవంతం చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ సి పరిధిలోని ఏఎన్ఎమ్‌లు, ఆశావర్కర్ లు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

– ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్

చిత్తూరురూరల్, డిసెంబరు 19 ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దని ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం లక్ష్మీనగర్‌కాలనీలోని ఎమ్మెల్యే కార్యాల యం ప్రజాదర్బార్‌లో నిర్వహించిన సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎమ్మెల్యే వినతులను స్వీకరించారు. పలు సమస్యలపై అర్జీదారులు మళ్లీమళ్లీ వస్తున్నారనీ, ఈ విషయంలో అధికారులు ప్రత్యేకశ్రద్ధ తీసుకొని సమస్యలను పరిష్కరించాలన్నారు. అర్జీకేతర అంశాలు, ఇంటిస్థలాలు, భూ సమస్యల వంటివాటిని వేగంగా పరిష్కరించాలని సూచిస్తూ, ప్రజల నుంచి అందిన వినతులను అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకొన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, నగరపాలక ఏసిపి నాగేంద్ర, డిఈ రమణ, హౌసింగ్ డిఈ శ్రీధర్, పలుశాఖల అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తలకు స్మార్ట్‌ఫోన్లు:

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలనీ, అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లల సంరక్షణ, పౌష్టికాహారం అందించే విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గంలోని 227మంది అంగన్‌వాడీ కార్యకర్తలకు అందించిన స్మార్ట్‌ఫోన్లను శుక్రవారం ఎమ్మెల్యే అందజేసారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, సిడిపిఓ శ్యామ్‌సుగుణకుమారి, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

బాబు ఆదేశం.. బాబురెడ్డి ఆచరణతో పుంగనూరు అభివృద్ధి

చౌడేపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త కూటమిప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి(బాబురెడ్డి) ఆచరణతో పుంగనూరు దినదినాభివృద్ధి చెందుతోందని తేదేపా మండలాధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డి (చిట్టి) అన్నారు. శుక్రవారం చల్లా బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన ఆధ్వర్యంలో స్థానిక బస్టాండు నందు పలు కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత శ్రీఅభీష్టద మృత్యుంజయేశ్వరస్వామి ఆలయంలో విశేష పూజలు జరిగాయి. బస్టాండులో కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు, అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేసారు. సమకాలీన రాజకీయాలకు ఆదర్శవంతుడుగా చల్లా బాబు నిలచాడనీ, ఎవరికైనా సమస్య వస్తే దగ్గరుండి పరిష్కరిస్తారన్నారు. అనంతరం అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు చల్లా బాబు నివాసం రొంపిచర్లకు శుభాకాంక్షలు తెలిపేందుకు బయలుదేరి వెళ్ళారు. శ్రీధర్‌రాజు, పవన్‌కుమార్, మునివెంకటప్ప, జంపాలశ్రీనివాసులు, కుమార్‌రెడ్డి, ప్రభాకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శక్తిస్వరూపిణీకి

మహాబూబ్ సుబహాని గంధోత్సవం

శ్రీకాళహస్తి,డిసెంబర్ 19 ప్రభాతవార్తపట్టణ నడిబొడ్డులోని పాత నెల్లూరుబస్తాండు వద్ద వెలసిన మహాబూబ్‌సుబహాని దర్గా వద్ద గంధోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు.ఈ సందర్భంగా దర్గాను విద్యుత్ దీపాలతో ముస్తాబు చేసారు.శుక్రవారం గందోత్సవం సందర్భంగా మూర్‌సైద్‌ల పాటలతో భక్తి భావాన్ని నింపారు.ఈ సందర్భంగా కమిటి సభ్యులు ఏర్పాట్లు చేసారు. ముఖ్యఅతిథిగా న్యాయవాదిగా గరికపాటి రమేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగాఅన్నదానం నిర్వహించారు. సుమారు 45 సంవత్సరాలుగా ఇక్కడ దర్గా లో ఉరుసు ఉత్సవాలను ప్రత్యేకంగా నియమించిన కమిటి సారధ్యంలో నిర్వహిస్తున్నట్లు వివరించారు.బాబా ఆశీర్వాదంతో సమాజం సుభిక్షంగా ఉండాలని ప్రార్థనలు చేసినట్లు రమేష్ వివరించారు.ఈ కార్యక్రమాలను దర్గా కమిటి సభ్యులు ఛోటా బాషా, నూరు బాషా, బాబు మేస్త్రీ, సీనయ్య, జయరామయ్య, సుబ్రమణ్యం, మీర్జావలి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

శ్రీకాళహస్తి,డిసెంబర్ 19 ప్రభాతవార్త శ్రీకాళహస్తి మండలం చెర్లోపల్లి గ్రామం వద్ద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మునీంద్ర శుక్రవారం మృతి చెందినటు సమాచారం.శ్రీకాళహస్తి రూరల్ ఎస్ఐ వెంకటేష్ అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కెవిబిపురం మండలానికి చెందిన మునీంద్ర జేసిబి డ్రైవర్‌గా శ్రీకాళహస్తి మండలంలోని ఓ జేసిబి యజమానివద్ద డ్రైవర్‌గా పని చేస్తున్నారు. ఆదివారం ఆయన స్వగ్రామం కెవిబిపురంకు తన ద్విచక్రవాహనంపై బయలు దేరగా చెర్లోపల్లి గ్రామం వద్ద వాహనం డివైడర్‌ను ఢీకొనగా తీవ్రంగా గాయపడ్డారు. మెరుగైన సేవల కోసం తిరుపతికి తరలించారు. కుటుంబసభ్యులు రూ.4.3లక్షల వెచ్చించినా ప్రాణాలు దక్కలేదని వాపోతున్నారు. మునీంద్రకు భార్య, ఇద్దరుకుమార్తెలు,ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబాన్ని పోషించుకునే మునీంద్ర మృతితో కుటుంబం అప్పుల పాలైందన్నారు. సత్యవేడు నియోజకవర్గ శాసనసభ్యుడు ఆదిమూలం, నియోజకవర్గ ఇన్‌చార్జి కె.శంకర్‌రెడ్డిలు మృతుడు తెలుగుదేశం కార్యకర్త కాబట్టి పార్టీ ఆర్థికంగా ఆదు కుంటుందని అలాగే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు.

ఆకట్టుకుంటున్న స్పోర్ట్స్ మీట్

శ్రీకాళహస్తి,డిసెంబర్ 19 ప్రభాతవార్త ఏర్పేడులో ఏర్పాటుఅయిన తిరుపతి ఐఐటిలో ఈ నెల 14 నుంచి జరుగుతున్న మీట్‌ది స్పోర్ట్ పోటీలు రసవత్తరంగా జరుగుతున్నాయి. ఈనేపథ్యంలో ఉత్కంఠ భరితంగా సాగుతున్న క్రీడల్లో వెయిట్ లిఫ్టింగ్ పూర్తి కాగా చదరంగం పోటీలు ఉత్కంఠభరితంగా సాగుతున్నాయి. అయితే ఇక్కడ ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థుల్లో జోష్ చోటు చేసుకుంది.ఇక ఇక్కడ ఏర్పాటు చేసిన భోజనంతో బయటి రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులు అనందిస్తున్నారు. ఇక్కడ సుమారు 50 రకాల తినుబండారాలను ఏర్పాటు చేసారు. విద్యార్థులు ఎంతో రుచిగా తీసుకుంటున్నారు. ఇక్కడ విద్యార్థులతో డైరెక్టర్ ప్రొఫేసర్ సత్యనారాయణ మమేకమౌతున్నారు. చదరంగం పోటీలు నాల్గవ రౌండ్ పూర్తి చేసుకున్నారు. కాగా టెన్నిస్ పోటీలు నువ్వానేనా అన్నట్లు సాగుతున్నాయి. పోటీలు సెమీ ఫైనల్స్‌కు చేరాయి.

ఆరోగ్యానికి మించిన వరం లేదు: రేహాన్

శ్రీకాళహస్తి,డిసెంబర్ 19 ప్రభాతవార్త ఆరోగ్యానికి మించిన వరం మరొకటి లేదని హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్ అన్నారు.శుక్రవారం జామియా మస్‌జిద్‌లో ప్రత్యేక ప్రార్థనల తరువాత ఆయన హితోపదేశం చేస్తూ నేడు వృద్ధుల నుంచి యువకుల వరకు వివిధ ఆరోగ్యసమస్యలతో సతమతమౌతున్నారన్నారు.అల్లాహ్ ఇచ్చిన గొప్పవరం 'ఆరోగ్యం' ఎవరైతే ఆరోగ్యంగా ఉంటారో వారికంటే ధనవంతులు మరొకరు లేదన్నారు. ఆది నుంచి దివ్యగ్రంధమైన ఖుర్ ఆన్‌లో మానవుడు ఆచరించిన భోజన నియమనిబంధనల పొందుపరచారన్నారు.నేడు ఆనారోగ్యానికి ప్రధాన కారణం భోజన విధానాలన్నారు. మసీదులో నమాజు చదవటం ఓ రకమైన వ్యాయామం అన్నారు.మహమ్మద్ సొల్లెఅలాసొల్లం ఆచరించిన విధానాలను అచారించాలన్నారు.మనం కష్టపడి సంపాదించిన సంపాదనతో భోజనం చేయటం ఎంతో శ్రేయస్కరం అని వివరించారు.

రోటరీ సారధ్యంలో అవగాహన ర్యాలీ

శ్రీకాళహస్తి, డిసెంబర్ 19 ప్రభాతవార్త శ్రీకాళహస్తి రోటరీ క్లబ్ సారధ్యంలో శుక్రవారం పల్స్‌పోలియో అవగాహన ర్యాలిని నిర్వహించారు.పట్టణంలోని శ్రీరామనగర్ కాలనీలోని రోటరీ క్లబ్ ,విద్యాజ్యోతి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు అధ్యాపకులు,బిజెపి నాయకుల సారధ్యంలో భారీ ఎత్తున ర్యాలి నిర్వహించారు. ర్యాలిని క్లబ్‌అధ్యక్షుడు పసుపులేటి పార్థసారధి, కార్యదర్శి పి.సుధాకర్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కండ్రిగ ఉమ, మాజీ జిల్లా అధ్యక్షులు బి.చంద్రప్పలు వెంటరాగా ర్యాలి నాలుగు మాడావీధుల్లో సాగింది. క్లబ్ సభ్యులు వేణుగోపాల్,డాక్టర్ వెంకటరమణ, వెంకటముని, గుర్రప్పశెట్టి, సిద్దులయ్య, ప్రమీల, సదానందం, జనార్ధన్, చెంగారెడ్డి, కృష్ణకుమార్, విజయకుమార్, మేఘదీప్, శ్యామ్ విద్యా జ్యోతి కరస్పాండెంట్ సి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, వన్‌టౌన్ ఎస్ఐ వెంకటసుబ్బారెడ్డిలు వెంటరాగా ర్యాలి సాగింది.

చుక్కల నిడిగల్లులో వైద్యశిబిరం

శ్రీకాళహస్తిరూరల్,డిసెంబర్ 19 ప్రభాతవార్త శ్రీవిద్యాప్రకాశానంద పురుషుల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పతకం(ఎన్ ఎస్ ఎస్) సారధ్యంలో ప్రత్యేక వైద్యశిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. జాతీయ ఎసేవా పతకం దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.నాగరాజు నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల్లో సామాజిక సేవా భావం కల్పించుటకు ఇలాంటి శిబిరాలు ఎంతో దోహద పడుతున్నాయని వివరించారు. విద్యార్థుల్లో సేవా భావం పెంపొందించుకుంటే మారు మూల గ్రామాల ప్రజల జీవన స్థితి గతులు తెలుస్తాయని వివరించారు.ఈ శిబిరంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.నరసింహావర్మ, డాక్టర్ టి. చంద్రప్ప, నర్సులు ఎం.భవాని, టి.కీర్తి,జి.ప్రియలు వైద్యసేవలందించారు. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా.టి.సునీత,డాక్టర్ టి.సుధీర్‌లు పర్యవేక్షించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ అందచేత

తొట్టంబేడు డిసెంబర్ 19 ప్రభాతవార్త కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనల మేరకు మాజీ మంత్రివర్యులు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం తొట్టంబేడు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులురావెళ్ళ ముని రాజా నాయుడు అధ్యక్షతన సిఎం ఆర్‌ఎఫ్‌చెక్కులతొట్టంబేడు మండలంలో అందజేశారు. చిన్న కనపర్తి శి.రోషన్,గుర్రప్ప నాయుడు కండ్రిగ ది.రామానాయుడు, శేషమ్మ నాయుడు కండ్రిగ బి. జ్ఞాపిక, పూడి చెరుకు నరసింహనాయుడు, గంప మాధవి, వారికి చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూనిటీ ఇన్చార్జులు లెక్కల మురళి నాయుడు , బాలాజీ, అడ్వకేట్ కమల్, కనపర్తి వాసు నాయుడు, వ్యవసాయం మార్కెట్ కమిటీ డైరెక్టర్ చలపతి, భూతి ఇన్చార్జులు శంకర్ నాయుడు, గుత్తా విజయ నాయుడు, సుశేఖర్ నాయుడు, ఎస్సీ సెల్ నాయకులు కొత్త కండ్రిక రాము, వినోదు, గుర్రప్ప,నందిపాటి పరుశురాం, మెరిమి వెంకటసుబ్బయ్య, చీకటి వేణు, ఈదూరు రామయ్య, ఉపసర్పంచ్ కంచిపల్లిరాజేష్. సీనియర్ నాయకులు చోడవరం చంద్రారెడ్డి ,కాసరం భాస్కర్ నాయుడు, దారపునేని ప్రభాకర్ నాయుడు , రమణారెడ్డి, మంగారెడ్డి , మహిళా అధ్యక్షురాలు కనపర్తి రమాదేవి ,రేణుకమ్మ ,సర్పంచ్ మాధవి ,గోగినేని కుమారి, గ్రామ ప్రజలు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం.

శ్రీకాళహస్తి రూరల్ డిసెంబర్ 19 ప్రభాతవార్త శ్రీకాళహస్తి మండలం అక్కుర్తి గ్రామంలో శ్రీకాళహస్తి ఎంజీఎం హాస్పిటల్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సంయుక్తం గా శుక్రవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో దాదాపు 150 మంది అక్కుర్తి గ్రామ మహిళలు, ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న9,10 వ తరగతి విద్యార్థినులు పాల్గొని వారికి సంబంధించిన స్త్రీ సంబంధిత, ఋతు క్రమ సమయంలో వారు ఎదుర్కొనే సమస్యలు మరియు పరిశుభ్రత పాటించాలి అనే విషయంపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు.ఈ వైద్య శిబిరానికి విజయవాహిని చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు సహాయ సహకారాలు అందించి వైద్య శిబిరం విజయవంతం కావడానికి ప్రత్యేక శ్రద్ధ చూపించారు.ఎంజీఎం హాస్పిటల్స్‌డైరెక్టర్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ డాక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి,చుట్టుప్రక్క గ్రామాల ప్రజల ఆరోగ్యం కోసం ఎంజీఎం హాస్పిటల్స్ స్థాపించామని ప్రజలు సద్వినియోగ పరచుకొనగలరని తెలిపారు.ఈ శిబిరం లో స్త్రీ సంబంధిత వైద్యురాలు డాక్టర్ లు లక్ష్మి ప్రసన్న ,చిన్నపిల్లల సంబంధిత వైద్యులు డాక్టర్ ఉమా మహేశ్వర్ రావు సిబ్బంది పాల్గొన్నారు.

పల్లం పాఠశాలలో జానపద గేయాలపై అవగాహన

ఏర్పేడు, డిసెంబర్ 19 ప్రభాతవార్తఏర్పేడు మండలం పల్లం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మన సంస్కృతి కళా సంస్థ సారధ్యంలో విద్యార్థులకు జానపద గేయాలపై అవగాహన సదుస్సును నిర్వహించారు.ఈ అవగాహన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీగల ఆనంద్ మాట్లాడుతూ మన గ్రామాల్లో ఆది నుంచి జానపద గేయాలతో జనాల్ని ఆకట్టుకునే సంప్రదాయం ఉందన్నారు. అంతే కాక జానపద కళల ద్వారా ప్రచారాలు జరిగేవని వివరించారు.సంక్రాంతి పండగ వస్తుందంటేజానపదాల వెల్లువ ఉండేదన్నారు.కొన్ని గ్రామాల్లో అయితే గొబ్బిపాటలు ప్రతి రోజూ రేయంతా సాధన చేసేవారని వివరించారు. ఆ పాటలు పడుతుంటే జనం పరవశించేవారన్నారు. కానీ నేడు మనకు భోజనం చేసేందుకే టైం లేదంటున్న రోజులన్నారు. సంస్థ కార్యదర్శి కలకట రెడ్డిప్ప జానపద గేయాలు,సంక్రాంతి పండగ విశిష్టతను వివరిస్తూ గేయాలను పాడి ఆనందపరచారు. ఈ కార్యక్రమాల్లో సంస్థ కోఆర్టినేటర్ చంద్రశేఖర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కల్యాణపురం ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన ఉప విద్యాశాఖ అధికారి

పుత్తూరురూరల్,డిసెంబరు 19 ప్రభాతవార్త: పుత్తూరు డివిజన్ కల్యాణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లను పుత్తూరు డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి ఉమా మహేశ్వరరావుసందర్శించారు. ఈ సందర్భంగా ఆయ నమాట్లాడుతూపదోతరగతివిద్యార్థులతోఇంట్రాక్ట్ కావ డం, ఫీజు కట్టిన ప్రతి పిల్లవాడు తప్పని సరిగా బడికి హాజరు కావాలని, వంద రోజుల యాక్షన్ ప్లాన్‌తో అమలవుతున్న ప్రతి రోజు జరిగే స్లిప్‌టెస్ట్ ద్వారా ప్రోగ్రెస్ ఉండాలని తెలిపారు. విద్యార్థులకు కావలసిన రెమిడియల్ టీచింగ్ చేయాలని తల్లిదండ్రుల మీటింగ్ కండెక్ట్ చేయాలని వారితో మాట్లాడాలని కోరారు.

ఉపాధిహామీ పథకం రద్దు దారుణం

పుత్తూరు రూరల్, డిసెంబరు 19 ప్రభాతవార్త: పుత్తూరులో గాంధీ విగ్రహం వద్ద సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో కళ్ళకు గంతులు కట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మాట్లాడుతూ నాడు కమ్యూనిస్టులు, కాంగ్రెస్ యూపీఏ ప్రభుత్వంలో వలస కూలీల నివారణ కొరకు జాతిపిత అయిన మహాత్మగాంధీ పేరుతో గ్రామీణ ఉపాధి హామీపథకంగా చట్టం చేసి కూలీలకు సంవత్సరానికి వంద రోజులు కల్పించేందుకు చట్టం చేసి తగిన బడ్జెట్‌ని కేటాయించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం మోదీ ప్రభుత్వం మహాత్మగాంధీని ఒక వైపు పొగుడుతూ మరో వైపు ఆయన పేరుతో ఉన్న పథకాన్ని పూర్తిగా రద్దు చేసి మరో కొత్త పథకాన్ని తీసుకురావడం దారుణమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోతే జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ కూలీలతో కలసి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.సీపీఎంనాయకులుమహేష్,కాంతారావు,నందయ్య,రాఘవమ్మ,గోపి పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టంపేరు మార్పు దారుణం

-తిరుపతిలో కాంగ్రెస్ వినూత్ననిరసన

తిరుపతి,డిసెంబర్ 19ప్రభాతవార్త: 2005 నుండి అమలవుతున్న మహాత్మాగాంధీ జాతీయగ్రామీణఉపాధి హామీ చట్టం పేరును కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం మార్పుచేయడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ హామీ చట్టం పేరు మార్చడాన్ని తిరుపతి జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్ర హం వద్ద కాంగ్రెస్ నాయకులు గౌడపేరుచిట్టిబాబు, తమటం వెంకటనరసింహులు, సుప్రజ, శివబాలా జీ, నాగరాజుయాదవ్, మహేశ్, ఆమూరి కృష్ణమూర్తి, శివకుమార్, తవన్‌కల్యాన్, వినోద్‌కు మార్, నరేంద్రబాబు,శోభరాజ్ తదితరులు కళ్ళకు నల్లరిబ్బన్లు కట్టుకుని వినూత్నరీతిలో శుక్రవారం నిరసన తెలిపారు.బిజెపిఅప్రజస్వామికిపాలన చూడలేక పోతున్నామంటూ కళ్ళకు నల్లరిబ్బన్లుతో తీవ్రంగా నిరసన తెలియజేశారు.

హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి

వడమాలపేట, డిసెంబరు 19 ప్రభాతవార్త: ద్విచక్రవాహన దారులు హెల్మెట్ ధరించి ప్రయాణిస్తే ప్రమాదం జరిగిన ప్రాణాలు కాపాడుకోవచ్చునని ఎస్ఐ హరీష్ తెలిపారు. శుక్రవారం రాత్రి వడమాలపేట టోల్ ప్లాజా వద్ద ద్విచక్రవాహన దారులకు హెల్మెట్ ఉపయోగంపై అవగాహన కల్పించారు. వాహన దారులకు హెల్మెట్ ప్రాణదానంగా ఉపయోగపడుతుందని తెలిపారు. వాహనదారుల లైసెన్సు, ఆర్‌సీలను సిబ్బంది పరిశీలించారు.

బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్

వడమాలపేట, డిసెంబరు 19 ప్రభాతవార్త: బాల్య వివాహ నిరోధక చట్టం సక్రమంగా అమలు చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గీతాంజలి పిలుపునిచ్చారు. శుక్రవారం వడమాలపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ వంద రోజుల ప్రత్యేక కార్యక్రమం జరిగింది. సమాజంలోని బాల్య వివాహాలు నిరోధించడానికి భారత ప్రభుత్వం బాల్య వివాహ నిషేధ చట్టం 2006 అమల్లోకి తెచ్చిందన్నారు. బాల్య వివాహాలు పిల్లల విద్య, ఆరోగ్యంపై ప్రతికూలప్రభావం చూపుతాయని వాటిని నిర్మూలించడం మనందరి బాధ్యతని పేర్కొన్నారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సందీప్, సీహెచ్‌వో పురుషోత్తం, పీహెచ్‌ఎన్ మంజుల, హెల్త్ సూపర్‌వైజర్ లలిత, మురళి, అంగన్‌వాడీ, ఆశ సిబ్బంది పాల్గొన్నారు.

తిరుపతిలో ఘనంగా విద్వాస్ వైభవ్ స్కూల్ 8వ వార్షికోత్సవం

తిరుపతి విద్య, డిసెంబర్ 19 ప్రభాతవార్త విద్వాస్ వైభవ్ స్కూల్ 8వ వార్షికోత్సవాన్ని శుక్రవారం తిరు పతి మహతి కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. విద్యా-సాంస్కృతిక వైభవానికి నిదర్శనంగా నిలిచిన ఈ కార్యక్రమానికి ఫై డిగ్రీ కాలేజీ విశ్రాంతి ప్రొఫెసర్ అనంత లక్ష్మీ , తెలుగు భాషోద్యమ సమితి అధ్యక్షు రాలు శ్రీదేవి, విద్వాన్ మరల కళారత్న సతవధాని ఆముదాల మురళి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.కార్యక్రమాన్ని అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ విద్యతో పాటు సంస్కృతి, నైతిక విలువలు విద్యార్థుల్లో పెంపొందించడంలో పాఠశాలల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. తెలుగు భాష,సాంస్కృతిక సంప్రదాయాలను కాపాడుతూ నాణ్యమైన విద్య అందిస్తున్న విద్వాస్ వైభవ్ స్కూల్ అభినందనీయమని పేర్కొన్నారు. స్కూల్ చైర్మన్ జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ పాఠశాల స్థాపన నుంచి ఎనిమిది సంవత్సరాల కాలంలో విద్యా రంగంలో విశేష పురోగతి సాధించిందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

చదువే భవిష్యత్తుకు ఆయుధం...సీఐ

తిరుపతి విద్య,డిసెంబర్ 19 ప్రభాత వార్త శ్రీ వేంకటేశ్వర జూనియర్ కళాశాలలో శుక్రవారం వెస్ట్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్లు అనిల్ కుమార్,హరీష మరియు అలిపిరి పోలిస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీవాణి గార్లు విద్యార్థులకు ర్యాగింగ్, డ్రగ్స్, చెడు స్నేహాల వలన నష్టాలు, సైబర్ క్రైమ్, సామాజిక మాధ్యమాల దుర్వినియోగం, రాష్ బైక్ రైడింగ్, హెల్మట్ వినియోగం అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు శ్రమపడి చదివితే ప్రతి క్షణం లక్ష్యం దగ్గరౌతుందని, శ్రమించిన ప్రయత్నాలే నిజమైన విజయాన్ని అందిస్తాయన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సి.ప్రకాష్‌బాబు, అధ్యాపకులు డా.సి.ఎల్. చెన్నా రెడ్డి, ఈ. లోకేష్ రెడ్డి, వై. చిన్న కేశవులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ నగర శాఖ ఎన్నికలు ఏకగ్రీవం

తిరుపతి విద్య, డిసెంబర్ 19 ప్రభాతవార్త యుటిఎఫ్ తిరుపతి నగరపాలక మండల శాఖ ఎన్నికలు తిరుపతిలో ఘనంగా నిర్వహించడం జరిగినది.మండల శాఖను అందరూ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. మండల గౌరవాధ్యక్షులుగా జి రెడ్డప్ప రెడ్డి,ఉమెన్ కన్వీనర్ గా కే వరలక్ష్మి ,నగర అధ్యక్షులుగా వై హేమాద్రి బాబు ,నగర ప్రధాన కార్యదర్శి గా షేక్ ఖాదర్ బాషా ,ఆర్థిక కార్యదర్శిగా ,వి ప్రభు కుమార్ శెట్టి ,నగర కన్వీనర్ జె శ్రీనివాసన్ ,సహాధ్యక్షులుగా ఏ కృష్ణ కుమార్ ,ఎం మారతీ, దేవి, ఆర్ గుణశేఖర్ ,ఈ కార్యక్రమానికి ఎలక్షన్ ఆఫీసర్ గా టి సురేష్ , బి మధుసూదన్ రెడ్డి అబ్జర్వర్ గా ఉండి ఎన్నికలను నిర్వహించారు. ఉపాధ్యాయ సమస్యల కోసం నిరంతరం యుటిఎఫ్ గా పోరాడడానికి హక్కుల సాధనకు ముందు ఉంటామని నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ ఈ సందర్భంగా ప్రమాణం చేసి బాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఎస్ ఎస్ నాయుడు డి నిర్మల జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల రెడ్డి, గౌరవ అధ్యక్షులు గండు రామచంద్రయ్య, జిల్లా నాయకులు మురళీకృష్ణంరాజు, అవనిగడ్డ పద్మజా, మధు పాల్గొన్నారు

10 అంశాలతో రెవెన్యూ ఎజెండా

మంత్రి అనగానికి విఆర్ఓ అసోసియేషన్ వినతి

చంద్రగిరి, డిసెంబర్ 19 ప్రభాతవార్త విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ అసోసియేషన్ (విఆర్ఓలు) ఆధ్వర్యంలో రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు 10 అంశాలతో కూడిన రెవెన్యూ అజెండాను అందజేసి పరిష్కరించాలని కోరారు. విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రవీంద్ర భూపతిరాజు, కార్యదర్శి అప్పల నాయుడు, తిరుపతి జిల్లా కార్యదర్శి మనోజ్, కోశాధికారి జి.భాస్కర్, గూడూరు డివిజన్ అధ్యక్షుడు రమణ, ఉమ్మడి చిత్తూరు జిల్లా గౌరవ అధ్యక్షుడు బాలాజీ రెడ్డి ఉమ్మడి ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో మంత్రిని కలిసి ఈ మేరకు తమ సమస్యలను వివరించారు. గ్రేడ్ 1 విఆర్ఓలకు వన్‌టైమ్ సెటిల్‌మెంట్ క్రింద సీనియర్ అసిస్టెంట్స్‌గా పదోన్నతులు కల్పించి వెంటనే భర్తీ చేయాని కోరారు. రాష్ట్రంలోని విఆర్ఓలకు కామన్ డిడిలుగా తహశీల్దార్లు వుండాలనీ, తాము రెవెన్యూ జాబ్‌చార్ట్ ప్రకారం పనిచేయగలమని, జిఎస్‌డబ్ల్యుఎస్ అధికారుల ఆదేశాలు పాటించలేమని వివరించారు. ఆ మేరకు 10 అంశాలపై సానుకూలంగా స్పందించిన మంత్రి కనీసం నాలుగింటిని పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారని అన్నారు.

పనబాక లక్ష్మికి దొరబాబు శుభాకాంక్షలు

కేవీబీ పురం, డిసెంబరు 19 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షురాలుగా ఎన్నికైన మాజీ కేంద్ర మంత్రి, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్య లు పనబాకలక్ష్మికి కేవీబీ పురం మండలం తిమ్మ సముద్రం పంచాయతీ సర్పంచ్ దొరబాబు నాయుడు శుభాకాంక్షలు తెలి పారు. ఆమె తెలుగుదేశం పార్టీకి ఎంతో అభివృద్ధి తీసుకొస్తారని, పార్టీకి విజయానికి ప్రజా సంక్షేమానికి ఎంతో మేలు జరుగుతుందని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తపరచారు.

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

శాంతిపురం, డిసెంబర్ 19 ప్రభాతవార్త సిఎం చంద్రబాబునాయుడు గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీటవేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం మండలానికి 30లక్షలతో మంజూరైన 2200 ఎల్ఇడి వీధిదీపాలను పంచాయతీలకు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ కడ అధ్వర్యంలో వీధి దీపాలను ఏర్పాటుచేస్తున్నట్లు చెప్పారు. డిసెంబర్ 25లోగా అన్నిగ్రామాల్లో ఈ లైట్లను అమర్చిప్రజలకు అసౌకర్య ం కలగకుండా చూడాలని కోరారు.

తిరుపతి డివిజన్

ఆలయాల్లో ఘనంగా అమావాస్య పూజలు

నారాయణవనం, డిసెంబర్ 19 ప్రభాతవార్త : మండలంలోని వెంకటకృష్ణాపాలెం పంచాయతీ పరిధి నాగిలేరు శింగిరికోనలో ప్రసిద్ధి చెందిన శ్రీదేవి,భూదేవి సమేత లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో శుక్రవారం అమావాస్య పూజలను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో శుద్ధి, నిత్యకైంకర్య పూజా కార్యక్రమాలను నిర్వహించిన తర్వాత అభిషేకం చేసారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శనం చేసుకున్నారు. అంతకుముందు పవిత్ర జలపాతంలో స్నానాలను చేసారు. భక్తులకు ఉచితంగా అన్నదానం చేసారు. అలాగే నారాయణవనంలో అవదూతగా వెలసిన తాతాసొరకాయులస్వామి ఆలయంలోను అమావాస్య పూజలను ఘనంగా జరిపారు.

తిరుచ్చిపై భక్తులకు అమ్మవారు సాక్షాత్కారం

నారాయణవనం, డిసెంబర్ 19 ప్రభాతవార్త : నారాయణవనంలోని కల్యాణవెంకటేశ్వరుని ఆలయంలో శుక్రవారం భక్తుల సందడి అధికమైంది. అంతకు ముందు అమ్మవారిని,స్వామివారిని తిరుప్పావై ప్రవచనంతో మేల్కొలిపి సుగంధద్రవ్యాలతో అభిషేకించారు.అనంతరంఅమ్మవారినివివిధరకాల పుష్పాలతో సుమనోహరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. సాయంత్రం తిరుచ్చివాహనంపై అధిరోహించి ఊరేగించారు. సాయంత్రం గంట పాటు ఊంజల్‌సేవ నిర్వహించారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయండి : ఎమ్మెల్యే ఆదిమూలం

నారాయణవనం, డిసెంబర్ 19 ప్రభాతవార్త : ఈనెల 21వ తేది ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సత్యవేడు ఎమ్మెల్

వినతి పత్రాలను త్వరగా పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే కురుగొండ్ల

వెంకటగిరి, డిసెంబర్ 19 ప్రభాతవార్త : సమస్యలపై ప్రజాదర్బార్లో ప్రజలు ఇచ్చిన వినతి పత్రాలు పరిశీలించి త్వరగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరి మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రజా దర్బార్ నిర్వహించారు. సీఎం చంద్రబాబు నాయుడు సూచన మేరకు ప్రజా దర్బార్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కలువాయి మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే ఉంచమని సీఎం దృష్టికి తీసుకుని వెళ్తామని తెలిపారు. ఇంటి స్థలాలు, కొత్త గృహాలు, పింఛన్లు తదితర సమస్యలపై ప్రజలు ఎమ్మెల్యేకి వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, తాసిల్దార్ నరసింహారావు, ఎంపీడీవో గుణశేఖర్‌రెడ్డి, సిడిపివో శంషాద్ బేగం, నీటిపారుదల శాఖ ఏఈ బాబురావు, మండల టిడిపి అధ్యక్షులు సత్యనారాయణ, కౌన్సిలర్లు చంద్రశేఖర్ రెడ్డి, పొట్టేళ్ల ప్రభావతి తదితరులు పాల్గొన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులను వర్కర్లు తమ బిడ్డల వల్లే చూసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. వెంకటగిరి పట్టణంలోని ఒక కళ్యాణ మండపంలో నియోజకవర్గంలోని అంగన్వాడి కేంద్రాలకు 5జి సెల్ఫోన్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అంగన్వాడి కేంద్రాలకు ఇప్పటికే ఎల్ఈడి టీవీలను కూడా ప్రభుత్వ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ శంషాద్ బేగం, ఎంపీడీవో గుణశేఖర్ రెడ్డి, సిఐ ఏవి రమణ, టిడిపి అధ్యక్షులు సత్యనారాయణ, కోటేశ్వర్‌రెడ్డి, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గంగాధర్, మాజీ పట్టణ అధ్యక్షుడు ఆనంద్,అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు. కాగా 37 మందికి 18 లక్షల 52 వేల రూపాయల సీఎం సహాయనిది చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. గత ప్రభుత్వం పేదలను పట్టించుకోలేదని విమర్శించారు.

తిరుపతి వద్దు... నెల్లూరు ముద్దు!

- కోటలో ఆటో కార్మికుల భారీ ర్యాలీ

కోట, డిసెంబర్ 19 ప్రభాతవార్త: గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలపాలంటూ జెఎసి ఆధ్వర్యంలో నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. శుక్రవారం కోట మండలంలోని ఆటో కార్మికులు జెఎసికి పూర్తి సంఘీభావం ప్రకటించారు. ఆ మేరకు కోట క్రాస్‌రోడ్డు నుంచి పురవీధుల్లో ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జెఎసి నాయకులు జెమ్మి ప్రసాద్, మీజూరు మల్లికార్జునరావు మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో గూడూరు నియోజకవర్గాన్ని కలపాలని ఈ నియోజకవర్గ ప్రజలు కోరలేదని తెలిపారు. కేవలం రాజకీయ పార్టీల నాయకులు వారి స్వార్థం కోసం ఈ నియోజకవర్గ ప్రజలను కష్టాల్లోకి నెట్టేశారని ఆరోపించారు. ఈ సందర్భంగా తిరుపతి వద్దు.. నెల్లూరు ముద్దు అంటూ నినాదాలు చేశారు. సీఎం చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆటో కార్మికులు కోరారు. ఈ ర్యాలీలో ముమ్మడి సుబ్బయ్య, పాల మల్లికార్జున, పనబాక హేమంత్, పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంధన పొదుపుపై ర్యాలీ

కోట, డిసెంబర్ 19 ప్రభాతవార్త: ప్రపంచీకరణ, ఆధునీకరణ దృష్ట్యా ప్రపంచ వ్యాప్తంగా ఇంధన వినియోగం నానాటికీ అధికమవుతుందని ఎన్‌బికెఆర్ ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఐఎస్‌టిలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఇంధన వనరులను అవసరమైన మేరకు పొదుపుగా వాడుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. ప్రస్తుతం అన్ని రంగాల్లో దేశ వ్యాప్తంగా నూతన సాంకేతిక ప్రమాణాలు, అధిక సామర్థ్యం గల పరికరాలు వినియోగిస్తే 15 శాతం మేరకు ఇంధనాన్ని ఆదా చేయవచ్చని తెలిపారు. గృహాలు, వాణిజ్య సముదాయాల్లో మామూలు విద్యుత్ ఉపకరణాలు వాడటం వలన అధిక విద్యుత్ వినియోగమవుతుందని అన్నారు. వాటి స్థానంలో ఎల్ఇడి లైట్లు, ఫ్యాన్లు, టివిలు, ఫ్రిజ్‌లు, ఎసిలను, వేడినీటి కోసం వాటర్ హీటర్లను వినియోగించాలన్నారు. అవసరం లేనప్పుడు లైట్లు, ఫ్యాన్లు, ఏసీలు ఆపేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసులు, సురేష్‌రెడ్డి, హెచ్ఓడి ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిట్టేడులో పల్స్‌పోలియోపై ర్యాలీ

కోట, డిసెంబర్ 19 ప్రభాతవార్త: మండలంలోని చిట్టేడు గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్రం వద్ద శుక్రవారం డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీన పల్స్‌పోలియో కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. మండలంలో 2,700 మంది చిన్నారులు ఉన్నారని తెలిపారు. 21, 22, 23 తేదీల్లో ఆశావర్కర్లు, ఎఎన్ఎంలు 26 పల్స్‌పోలియో కేంద్రాల్లో చుక్కలు వేస్తారని చెప్పారు. కోట ఆర్టీసీ బస్టాండులో కూడా పల్స్‌పోలియో కేంద్రం ఉంటుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేయించాలని సూచించారు.

శివయ్యకు కన్నులపండువగా అన్నాభిషేకం

సూళ్లూరుపేట, డిసెంబర్ 19 ప్రభాతవార్త: సూళ్లూరుపేటలోని అభయ శంకర దేవస్థానంలో అమావాస్యను పురస్కరించుకుని స్వామివారికి అన్నాభిషేకాన్ని కన్నులపండువగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, రుద్రాభిషేకాన్ని నిర్వహించి పూజలు చేశారు. ఆలయ అర్చకులు రమణయ్య ఆధ్వర్యంలో ఎఎంసి ఛైర్మన్ ఆకుతోట రమేష్ పర్యవేక్షణలో భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఆక్రమణలు యథాతథం!

సూళ్లూరుపేట, డిసెంబర్ 19 ప్రభాతవార్త : సూళ్లూరుపేట పంచాయతీ నుంచి మున్సిపాలిటీగా రూపాంతరం చెంది 14 సంవత్సరాలు కావస్తోంది. అయినప్పటికీ పంచాయతీగా డ్రైనేజీ కాలువలే ప్రస్తుతం ఉన్నాయి. నూతనంగా నిర్మించిన కాలువలు ఎక్కడో అరకొరగా నిర్మించారే గాని వాటికి డ్రైనేజీ నీరు వెలుపలకు వెళ్లే మార్గం సరిగా లేకపోవడంతో డ్రైనేజీ వ్యవస్థ పట్టణంలో అస్తవ్యస్తంగా మారింది. ఆర్‌అండ్‌బి రోడ్డుకు ఇరువైపులా ఉన్నా పెద్ద డ్రైనేజీ కాలువలు ఉన్నప్పటికీ వాటిని ఆక్రమణదారులు యథేచ్ఛగా ఆక్రమించి ఉండటంతో తరచూ ఈ కాలువల్లో రొటీన్‌గా పూడికలు తీసి సరిపెట్టు కుంటున్నారు. ఆక్రమణదారులు తాము వాటిపైనే కట్టడాలు, చిల్లర వ్యాపారాలు చేసుకుంటున్నప్పటికీ మున్సిపల్ అధికారులు వారిని అక్కడి నుంచి తొలగించి శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు తీసుకోవడం లేదని పట్టణ ప్రజలు అంటున్నారు. చిన్నపాటి వర్షం వచ్చినా ఆర్‌అండ్‌బి రోడ్డు చెరువును తలపిస్తుంది. లక్షలాది రూపాయలు వ్యయం చేసి అప్పుడప్పుడు డ్రైనేజి కాలువల పూడిక తీత పనులు చేశామని సరిపెట్టుకుంటున్నారే గాని శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి ఆక్రమణలు తొలగించి కాలువల పూడిక తీత పనులు చేపడితే ఉపయోగకరంగా ఉంటుంది.

హాస్పిటళ్ల అభివృద్ధికి నిధులు మంజూరు : ఎమ్మెల్యే నెలవల

సూళ్లూరుపేట, డిసెంబర్ 19 ప్రభాతవార్త : నియోజకవర్గంలో ప్రభుత్వాసుపత్రులను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం 5.906 కోట్లు మంజూరు చేసిందని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ శుక్రవారం తెలిపారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ప్రత్యేకంగా చొరవ తీసుకుని నియోజకవర్గంలోని 15 గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు, రెండు బ్లాక్ ప్రజా ఆరోగ్య యూనిట్లను అభివృద్ధి చేసేందుకు ఈ నిధులు కేటాయించారని తెలిపారు. ఇందులో విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్లకు సంబంధించి నిర్మాణాలు పూర్తయిన వెంటనే ప్రజలకు నాణ్యమైన, మెరుగైన ఆరోగ్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. నియోజకవర్గంలోని ఆసుపత్రుల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌కు ఎమ్మెల్యే విజయశ్రీ ధన్యవాదాలు తెలిపారు.

డిగ్రీ కళాశాలలో సిపిడిఎస్ సభ్యుల సమావేశం

నాయుడుపేట, డిసెంబర్ 19 ప్రభాతవార్త: డిగ్రీ కళాశాల నందు శుక్రవారం సిపిడిసి (కాలేజీ ప్లానింగ్ డెవలప్మెంట్ కమిటీ) సర్వసభ్య సమావేశం ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రవీణ కుమారి ఆధ్వర్యంలో ఓ మంచి వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కాలేజీ ప్రహరీ గోడ నిర్మాణానికి తిరుపతి ఎంపీ నిధుల నుంచి పది లక్షల రూపాయలు వెచ్చించి నిర్మాణం చేపడుతు న్నామని కొంతమంది ఆక్రమ దారులు కొంత స్థలాన్ని ఆక్రమించడం జరిగిందని తెలియజేశారు. ఈ విషయంపై పూర్తిస్థాయిలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రస్తుత ఆక్రమందారును తొలగించి నిర్మాణం చేపట్టాలని సభ్యుల సమావేశంలో తీర్మానించారు. అదే విధంగా ఇటీవల కాలేజీ నందు తృతీయ సంవత్సరం బీఏ విద్యార్థి కంటేపల్లి చరణ్ రాష్ట్రస్థాయిలో విశేష గుర్తింపు సాధించాడని అన్నారు. సెక్రెటరీ పెసల జయరాజు గోపాల్ విద్యార్థి చరణ్‌కు భవిష్యత్తులో ఉన్నత విద్యాభ్యాసానికి అవసరమైన ఆర్థిక సహాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో సిపిడిఎస్ సభ్యులు రామచంద్రారెడ్డి, సుబ్రహ్మణ్యం, బాలరాజు, చంద్రశేఖర్, డాక్టర్ గోపీనాథ్, కాలేజీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మరో చారిత్రక పోరాటానికి సన్నద్ధం కావాలి : కందారపు

గూడూరు, డిసెంబర్ 19 ప్రభాతవార్త : అంగన్వాడీలు వేతనాల పెంపు కై మరో చారిత్రాత్మక పోరాటానికి సంసిద్ధం కావాలని సి.ఐ.టి.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి పిలుపునిచ్చారు. శుక్రవారం గూడూరులోని సి.ఐ.టి.యు కార్యాలయంలో జరిగిన గూడూరు డివిజన్ అంగన్వాడీల సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 డిసెంబర్ 12న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా అంగన్వాడీలు చేపట్టిన పోరాటానికి టి.డి.పి, జనసేన పార్టీలు పోటీపడి మద్దతు నిచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జీతాలు పెంపు కై మీనా, మేషాలు లెక్కిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ తరహాలో వేతనాలు, సెలవులు, సౌకర్యాలు పెంచడానికి చంద్రబాబుకున్న ఆటంకాలు ... ఏమిటో సెలవివ్వాలని ఆయన ప్రశ్నించారు. వేతనాలు పెంచకుంటే 2026 నూతన సంవత్సరంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు సంసిద్ధం కావాల్సి ఉంటుందని హెచ్చరించారు. గూడూరు అర్బన్ పరిధిలోని మూడు సెక్టార్లకు చెందిన అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు, సి.ఐ.టి.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి సమక్షంలో కె.హెప్సిబ, నాగమణిమ్మ ల ఆధ్వర్యంలో 242 మంది సి.ఐ.టి.యు లో చేరారు. సి.ఐ.టి.యు లో చేరిన వర్కర్లకు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గూడూరు రూరల్, అర్బన్ ప్రాంతం లోని అంగన్వాడీలు తాము ఐక్యంగా కలిసి ఉంటామని, సమస్యల పరిష్కారం కొరకు రాజీలేని పోరాటాలు చేపడతామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సి.ఐ.టి.యు అనుబంధం) తిరుపతి జిల్లా అధ్యక్షురాలు పద్మలీల, జిల్లా నేతలు ఎన్.స్వరూపరాణి,శ్యామల, గూడూరు ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు బి.ఎస్.ప్రభావతి, ఎ. ఇంద్రావతి, లక్ష్మి,పెంచలమ్మ, గూడూరు పట్టణ సి.ఐ.టి.యు ప్రధాన కార్యదర్శి బి.వి.రమణయ్య, గూడూరు ప్రాంతీయ కార్యదర్శి జోగి. శివకుమార్, నాయకులు ఎస్.కే. జిలాని,ఎస్.ముత్యాలయ్య, ఎంబేటి చంద్రయ్య,బి.చంద్రయ్యలు పాల్గొన్నారు.

నారావారి ఇలాఖాలో చిరుత సంచారం

చంద్రగిరి, డిసెంబర్ 19 ప్రభాతవార్త : నారివారి ఇలాఖాలో చిరుత సంచారం కలకలం రేపుతున్నది. మండల పరిధిలోని నారావారిపల్లి-కందులవారిపల్లి మధ్యన గల ఊరగుట్టపై భాగాన శుక్రవారం చిరుత పశుకాపరుల కంటపడటంతో బెంబేలెత్తిపోయారు. చిరుత తన ఆకలితీర్చుకోవడం కోసం ఈ ప్రాంతంలో గల నెమళ్ళ కోసం వస్తుందని గ్రామస్థులు చెబుతున్నారు. చిరుత సంచారంపై సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారి ఎస్ఓ రమేష్ ఆధ్వర్యంలో సిబ్బంది భాణాసంచా పేల్చుతూ చిరుతు గ్రామానికి దూరంగా, అటవీ ప్రాంతంలోనికి తరిమివేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ చైతన్య, ఎఫ్‌బిఓ రవి, గార్డ్ యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్

- ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్

బంగారుపాళ్యం, డిసెంబర్ 19 ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం వినూత్న రీతిలో ప్రజా దర్బార్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీ మోహన్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో ఎమ్మెల్యే ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యల పరిష్కార వేదిక ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా వుంటుందన్నారు. ప్రజలు సామూహిక, వ్యక్తిగత సమస్యల పరిష్కారం కోసం ప్రజా దర్బార్ నందు అర్జీ ద్వారా తెలియజేయవచ్చునని పేర్కొన్నారు. ప్రజల ద్వారా వచ్చిన వినతులకు సరైన రీతిలో అధికార బృందం అధికారులు పరిష్కార మార్గం చూపాలని ఆదేశించారు. బంగారుపాళ్యంలో జరిగిన ప్రజా దర్బార్ నందు 295 వినతిపత్రాలను ప్రజలకు ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దారు షబ్బీర్ భాషా, ఎంపిడిఓ మహేష్, మండల టిడిపి అధ్యక్ష, కార్యదర్శులు ఎన్‌పి ధరణి, జనార్ధన్‌గౌడ్, సింగిల్‌విండో ఛైర్మన్ హేమచంద్ర నాయుడు పలువురు టిడిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

భక్తి భావంతో కొనసాగుతున్న ధనుర్మాస భజనలు

తిరుపతి రవాణ, డిసెంబర్ 19 ప్రభాతవార్త : అతి పవిత్రమైన ధనుర్మాసంలో మహావిష్ణువును స్తుతిస్తూ భజన చేయడం ఎంతో పుణ్యఫలమని విశ్రాంత ఉపాధ్యాయులు డాక్టర్ విద్వాన్ కస్పా పద్మనాభం అన్నారు. ధనుర్మాసం ప్రారంభం నుంచి పెద్ద కాపు వీధిలోని పురాతన శ్రీరామ భజన మందిరంలో స్థానికులు ఈ నెల రోజులపాటు భక్తి పాటలతో భజన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహిస్తారు. అందులో భాగంగా శ్రీ వెంకటేశ్వర స్వామిని స్తుతిస్తూ భక్తి రస పాటలతో భజన కార్యక్రమాన్ని భక్తి ఫార్వస్యంతో నిర్వహించారు. ఈరోజు నెల్లూరు రమేష్ రెడ్డి దంపతులు ఉభయ దారులుగా పూజాది కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు అన్నప్రసాదాలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటనారాయణ, ముని కృష్ణయ్య, చిన్నప్ప, గుండాల గోపీనాథ్ కొట్టే సుబ్రహ్మణ్యం, మేకల గంగయ్య, మునేంద్ర రెడ్డి , తొండమునాటి సుబ్రహ్మణ్యం రెడ్డి విజయ కల్పన ధనలక్షి ్మ అరుణ ధనంజయ రెడ్డి,జీవన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

బంగారు పతకంతో మెరిసిన కుప్పం బాదూరు విద్యార్థి

రామచంద్రాపురం, డిసెంబర్ 19 ప్రభాతవార్త: రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలలో కుప్పం బాదూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థి ఢిల్లీ తన అత్యుత్తమ ప్రదర్శన ద్వారా బంగారు పతకంతో మెరిశాడు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యా యురాలు సుజన, వ్యాయామ ఉపాధ్యాయుడు గోపీనాథ్ సంయుక్త ఆధ్వర్యంలో ఢిల్లీని దుశ్శాలువతో ఘనంగా సన్మానించి అభినందించారు. హెచ్ఎం మాట్లాడుతూ ఈ నెల 16, 17, 18 తేదీలలో నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాళ్యంలో జరిగిన స్కూల్ గేమ్స్ రాష్ట్ర స్థాయి అండర్ 14 బాల బాలికల వాలీబాల్ పోటీలలో చిత్తూరు జిల్లా జట్టు తరపున పాల్గొని బంగారు పతకం సాధించడం గర్వకారణమన్నారు. చిత్తూరు జిల్లా జట్టు సభ్యుల్లో ఢిల్లీ విశేషంగా రాణించి జట్టును మొదటి స్థానంలో నిలిపి బంగారు పతకం సాధించడంలో కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు.

జాతీయ స్థాయి టోర్నీకి రాజుపల్లి విద్యార్థి

పెద్దపంజాణి,డిసెంబర్ 19 ప్రభాతవార్త : నెల్లూరులో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ -14 స్కూల్ గేమ్స్‌లో రాజుపల్లి విద్యార్థి చరణ్ వాలీబాల్ పోటీల్లో రాణించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం జనార్ధనరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థిని ఉపాధ్యాయులు, ఎస్ఎంసి ఛైర్మన్, గ్రామస్తులు అభినందించారు.

విజయవాడ నుంచి వెళ్లే హాజీలకు రూ.లక్ష ఆర్థిక సాయం

శ్రీకాళహస్తి డిసెంబర్ 19 ప్రభాతవార్త : పవిత్రమైన మక్కా హజ్ యాత్ర కు వెళ్లే ప్రయాణికులకు సీఎం చంద్రబాబు ఆర్థిక చేయూతను ఇస్తున్నారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మైనారిటీ కార్యనిర్వాహక కార్యదర్శి షాకీర్ అలీ శుక్రవారం కోరారు. గన్నవరం ఎయిర్పోర్ట్ నుండి హజ్ కు వెళ్లే వారందరికీ రూ. లక్ష ఆర్థిక సాయం అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని ఆదాయంతో నిమిత్తం లేకుండా విజయవాడ ఎంబార్కేషన్ నుంచి వెళ్లే యాత్రికులందరికీ మైనారిటీ సంక్షేమ శాఖ రూ.లక్ష సాయం అందిస్తుందన్నారు. ఇతర విమానాశ్రయాల నుంచి వెళ్లే యాత్రికుల విమాన చార్జీల కంటే ఎక్కువ మొత్తం విజయవాడ నుంచి వెళ్లే వారిపై పడుతున్న భారం తగ్గించేందుకు రూ. లక్ష ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. గన్నవరం విమానాశ్రయం పరిసర జిల్లాల యాత్రికుల సౌకర్యార్థం, ఏపీ రాజధానిగా అమరావతి ప్రాముఖ్యతను మరింత పెంచేందుకు, విజయవాడ నుండి హజ్ కి వెళ్లే యాత్రికులందరికీ ప్రభుత్వం రూ.లక్ష ఆర్థిక సాయం అందిస్తుందని పేర్కొన్నారు.

జాతీయ కార్యదర్శిగా శేఖర్ యాదవ్

కేవీబీ పురం, డిసెంబరు 19 ప్రభాతవార్త: బీసీ చైతన్య వేదిక జాతీయ కార్యదర్శిగా కేవీబీపురం మండలం, వేములపూడి గ్రామానికి చెందిన పి.ఎం.శేఖర్‌యాదవ్‌ను నియమిస్తూ బీసీ చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు వీరవల్లి శ్రీనివాసులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బీసీ చైతన్య వేదిక కార్యదర్శిగా నియాకమైన శేఖర్‌యాదవ్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రి బాయి పూలే, డా. బీఆర్ అంబేడ్కర్, సాహు మహారాజ్, పెరియాల్, నారాయణ గురుల ఆశయ సాధనకు కృషి చేస్తానని అన్నారు.

విద్యార్థులకు ప్రయోగాత్మక అవగాహన

తిరుపతి విద్య, డిసెంబర్ 19 ప్రభాతవార్త : శిక్షణా కార్యక్రమాలతో విద్యార్థులకు ప్రయోగాత్మకమైన అవగాహన కలుగుతుందని ఎస్ వి యు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ నరసింగరావు పేర్కొన్నారు. ఎస్వీయూ ఫిజిక్స్ విభాగంలో గత వారం రోజులుగా నిర్వహించిన శిక్షణా కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఇందుకు సంబంధించిన సమాపనోత్సవంలో వీసి ప్రొఫెసర్ నరసింగరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఫిజిక్స్ విభాగం బోధన, పరిశోధన, విస్తరణ రంగాల్లో మంచి ప్రగతిని సాధిస్తుందని కితాబిచ్చారు.

గూడూరు డివిజన్

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ బాధ్యత : ఎమ్మెల్యే

తడ, డిసెంబర్ 19 ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రథమ బాధ్యత ఇస్తూ మండల స్థాయిలో ప్రజా దర్బార్ నిర్వహిస్తు న్నామని ప్రజల సమస్యలను తెలుసుకొని అధికారులను సమన్వయ పరిచి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే నెలవల పేర్కొన్నారు శుక్రవారం తడ మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు ప్రజా దర్బార్ నిర్వహించి వివిధ సమస్యలపై 184 అర్జీలను ఎమ్మెల్యే స్వీకరించారు ఎంపీడీవో కార్యాలయం సంబంధించి 67 అర్జీలు, రెవెన్యూ సమస్యలపై 85, అర్జీలు పంచాయితీరాజ్ విభాగానికి పది వివిధ శాఖల అర్జీలు స్వీకరించారు.స్థానిక టిడిపి నేతలు ఎమ్మార్వో శరత్ బాబు, ఎంపీడీవో శేఖర్ నాయక్ మండలాధికారులు పాల్గొన్నారు

ఓజిలి ఇన్‌ఛార్జ్ తహశీల్దార్‌గా రాజేంద్ర

ఓజిలి, డిసెంబర్ 19 ప్రభాతవార్త : మండల ఇన్‌ఛార్జ్ తహశీల్దార్‌గా నాయుడుపేట మండల తహశీల్దార్ మాగర్ల రాజేంద్రను జిల్లా ఉన్నతాధికారులు నియమించారు. ఇటీవల ఓజిలి తహశీల్దార్ పద్మావతి పలు ఆరోపణల దృష్ట్యా జిల్లా ఉన్నతాధికారులు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం నుంచి నాయుడుపేట తహశీల్దార్ రాజేంద్రను ఓజిలి మండల ఇన్‌ఛార్జ్ తహశీల్దార్‌గా బాధ్యతలు అప్పగిస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేయడంతో బాధ్యతలు చేపట్టారు.

విద్యార్థులకు అభినందనలు

కోట, డిసెంబర్ 19 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా చిలకలూరిపేట పట్టణంలో డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ మెమోరియల్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి కుంగ్‌ఫూ, కరాటే పోటీలు నిర్వహించారు. కరాటే మాస్టర్ హరి పర్యవేక్షణలో కోట మండలం విద్యానగర్ లోని శ్రీ విద్యావికాస్ పాఠశాల, పాఠశాల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. విద్యావికాస్ విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రథమ, ద్వితీయ బహుమతులు అందుకున్నారు. శుక్రవారం రాత్రి మండల పరిదిలోని విద్యానగర్‌లోని శ్రీ విద్యావికాస్ పాఠశాల యాజమాన్యం విద్యార్థులను,కరాటే మాస్టర్ హరిని అభినందించారు.ఈ కార్యక్రమంలో శివసత్యానారాయణ, మదుసూదన్‌రావు, ముప్పవరపు లీలామోహన్ కృష్ణ,, ఉపాధ్యాయులు
.

వనరుల సేకరణపై 20న శిక్షణ

బాలాయపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త : గ్రామాల అభివృద్ధి కోసం ఓనర్లు ఏ విధంగా సేకరించాలని అంశంపై ఈ నెల 20వ తేదీ పంచాయతీల సిబ్బందికి శిక్షణ జరుగుతుందని ఎంపీడీవో నారాయణ తెలిపారు. జిల్లా పంచాయతీల వనరుల కేంద్రం వారు వర్చువల్ ఇస్తానని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు హాజరు కావాలని తెలిపారు.

ఫలసరుకులు, కూరగాయలు వితరణ

వాకాడు, డిసెంబర్ 19 ప్రభాతవార్త : మండలం బాలిరెడ్డిపాళెం గ్రామంలోని శ్రీ పట్టాభిరామాలయం కేంద్రంగా నడపబడుతున్న శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం చిట్టమూరు రుక్మిణమ్మ, రామిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబ సభ్యులు రామిరెడ్డి వేంకటరామిరెడ్డి, హైమావతమ్మ దంపతుల ఆర్థిక సౌజన్యంతో ఆర్థికంగా వెనుకబడిన ఐదు కుటుంబాలకు ఫలసరుకులు, కూరగాయలను సంస్థ ప్రతినిధులు పారా హేమంత్ కుమార్ శర్మ, అరసి నరేష్ శర్మ, కోన సాయిబాబు, దీవి అనం